పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

# అక్రమార్కులపై పోలీసు కొరడా

**200 అక్రమ రేషన్ బియ్యం బస్తాలను పట్టివేత**

**పెన్ పవర్ పామూరు జూన్ 30**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంత మంది అక్రమార్కులు అక్రమంగా నిల్వవుంచిన 200 బియ్యం బస్తాలను అక్రమంగా నిల్వ ఉంచిన సమాచారంతో పామూరు సిఐ, యం. రామానాయక్, ఎస్సై సైదు బాబు లకు అందిన సమాచారంతో అక్కడికి వెళ్లి తనికి చేయగా 200 బస్తాలు ఉంచిన చెనికల శ్రీనివాసులు యాదవ్ ను అదుపులోకి తీసుకున్నారు. వీఆర్వోల సమక్షంలో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ .సైదుబాబు తెలిపారు.





# సెల్ ఫోన్ చెరలో విద్యార్థులు

**చేతిలో పుస్తకం పోయే ఫోన్ వచ్చే**

**సెల్ ఫోన్ తో ఆరోగ్య సమస్యలు**

**విద్యార్థుల భవిష్యత్తుకు ఆటంకం సెల్ ఫోన్లు**

**సెల్ ఫోన్ తో ఒంటరితనం అలవాటు**

**స్మార్ట్ ఫోన్లతో పొంచి ఉన్న ప్రమాదం**

**ఇంటర్నెట్ తో చెడు అలవాట్లకు వ్యసనం**

**కందుకూరు పెన్ పవర్, జూన్ 30**

మానవుడు మేధస్సును మధించి కొత్తకొత్త యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరిస్తున్నప్పటికీ అతడు కనిపెట్టిన యంత్రాలే భస్మాసురహస్తంలా మారి మనుషులకు సవాల్ విసరుతున్నాయి. సెల్‌ఫోన్ చెరలో నేడు విద్యార్థులు విలువైన సమయాన్ని దుర్వినియోగం చేసుకోవడం బాధ కల్గించే విషయం. చేతిలో పాఠ్యపుస్తకం ఉండాల్సిందిపోయి సెల్‌ఫోన్ చేరింది. జనాభాలో ఎనభై శాతం పైగా దీనిని వాడుతున్నారు. కరోనా సమయంలో విద్యార్థుల విలువైన సమయం వృధా కాకుండా ఉండేందుకు ఆన్‌లైన్ బోధనకు శ్రీకారం చుట్టారు. ప్రపంచవ్యాప్తంగా యువతపై దాని దుష్ప్రభావాలు వెలుగుచూస్తున్నాయి. ఇటీవలే హైదరాబాద్‌లో నలుగురు మైనర్ విద్యార్థులు సెల్‌ఫోన్‌లో అశ్లీల వీడియోలు చూస్తూ వారు కూడా అలానే చేసి వీడియో తీసి 'ఫేస్ బుక్'లో అప్‌లోడ్ చేయాలని నిర్ణయించుకొని ఓ మైనర్ అమ్మాయిని

తరువాయి 4లో..

**పొగాకు రైతులను**

# అన్ని విధాలుగా ఆదుకుంటాం

**కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్**

**కందుకూరు పెన్ పవర్, జూన్ 30**

పొగాకు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ రైతులకు హామీ ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్ లోని నోవోటేల్ హోటల్ లో కేంద్ర వాణిజ్య శాఖా మంత్రి పీయుష్ గోయల్, పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్, భారత పొగాకు బోర్డ్ చైర్మన్ చిడిపోతు

తరువాయి 4లో..







**నేడు రాష్ట్రవ్యాప్తంగా**

# పింఛన్ల పండుగ

**– ఉదయం 6 గంటల నుంచి పింఛన్ల పంపిణీకి విస్తృత ఏర్పాట్లు**

**– జిల్లావ్యాప్తంగా పింఛన్ల పంపిణీ చేయనున్న 8,500 ఉద్యోగులు**

**– జిల్లాలో 313757 మంది లబ్ధిదారులకు రూ. 214.50 కోట్లు పంపిణీ**

**– రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ**

**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు జూన్ 30**

రాష్ట్రవ్యాప్తంగా సోమవారం తెల్లవారుజామున నుండి పండగ వాతావరణం లో సామాజిక పింఛన్ల పంపిణీకి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి పింఛన్ల పంపిణీ పై అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో పింఛన్ల పంపిణీకి సంబంధించిన వివరాలను డి ఆర్ డి ఎ పిడి సాంబశివారెడ్డి ప్రజాప్రతినిధులకు వివరించారు. అనంతరం మంత్రి నారాయణ

తరువాయి 4లో..





**వైసీపీ నుంచి చల్లగా**

# టీడీపీ కూటమి లోకి జారుకుంటున్ననేతలు..

**కూటమి ఓటమికి కంకణం కట్టినవారే వరస కట్టారు..**

**జంపింగ్ రాయుళ్ళ వ్యూహమేమిటో..?**

**కారాలు,మిరియాలు నూరుతున్న కూటమి వర్గాలు**

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30**

గిద్దలూరు నియోజకవర్గం గిద్దలూరు మున్సిపల్ కౌన్సిలర్లు మొన్నటివరకు వైఎస్ఆర్సిపి అధికారంలో ఉందని ఆ పార్టీలో ఉన్నారు. ఎన్నికల్లో ఆ పార్టీ కోసం శ్రమించారు. కానీ ప్రజలు వైసీపీని తిరస్కరించారు. నేడు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పార్టీ లో నుండి టిడిపిలోకి జంప్ అయ్యారు. నాయకులుటిడిపి ఓటమి కోసం కాలికి బలపం కట్టుకొని విస్తృతంగా తిరిగి ప్రయత్నించారు. కానీ ఈ చేరికలపై తీవ్ర విమర్శలున్నాయి. నాయకులు ఏ విధంగా పార్టీ మారేరో వాళ్ళ మనస్సాక్షికే

తరువాయి 4లో..

**శ్రీ నిధి రికవరీ టీం పర్యటనలో**

# వెలుగు చూస్తున్న అక్రమాలు

**షాడో విఓఏలు విధులు నిర్వహణ**

**పేరుషజీతం ఒకరిది, విధులు నిర్వహణ ఇంకొకరు**

**కొనకనమిట్ల పెన్ పవర్,జూన్ 30**

మండలంలోని పలు గ్రామాల్లో వెలుగు శాఖలో పలు అవకతవకలు చోటుచేసుకుంటున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి.మండలం మొత్తం మీద 39 మంది విఓఏలు విధులు నిర్వహిస్తున్నట్లు మండల స్థాయి అధికారులు తెలియచేసారు.మండలంలో పలు గ్రామాలలో షాడో విఓఏలు విధులు నిర్వహిస్తున్నారని గ్రామాలలోని పలువురు ఆరోపిస్తున్నారు. విధులు నిర్వహించడమే కాకుండా గ్రామాలలో పొదుపు సంఘాలకి ఎలాంటి లోన్లు,సున్నా వడ్డీ లాంటివి ఈకేవైసి చెయ్యాలన్న ఒక్కొక్క పొదుపు మహిళా సభ్యురాలి దగ్గర రూ.100 నుండి రూ300 డిమాండ్

తరువాయి 4లో..



మూడవ పేజీ తరువాయి

## వైసీపీ నుంచి చల్లగా టీడీపీ కూటమి లోకి జారుకుంటున్ననేతలు..

తెలియాలి అని గిద్దలూరు ప్రజలు బహిరంగ వ్యాఖ్యానం చేస్తున్నారు. వైసిపి నుంచి జంప్ అయిన వారందరికీ పార్టీ నిర్ణయాలు ప్రధానం కాదని వారి స్వప్రయోజనలే ముఖ్యమని అంటున్నారు. వైకాపా ప్రభుత్వం హయాంలో చేసిన పనులకు ఇంకా బిల్లులు రావాల్సి ఉందని ప్రతిపక్ష పార్టీ లో ఉంటే తమ బిల్లు రావటం జాప్యం జరుగుతుందేమోననే అనుమానంతో జెంప్ అయ్యారనేది నికరంగా వినిపోయిస్తున్న మాట. వారందరూ వైకాపా ప్రభుత్వం 'జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావటం తధ్యమని ప్రబలంగా నమ్మినవారే. అందుకే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం 'పార్టీని ఓడించేందుకు నిర్విరామంగా పనిచేశారు.వీరిలో కొందరు వైకాపా తరపున నగదు పంపిణీ చేసిన వారున్నారని,బెట్టింగ్ వేసినవారు కూడా వున్నారని అంటున్నారు. ఎట్లాగైన వై కాపా 5వేల పై చిలుకు మెజార్టీతో గెలుపు ఖాయమన్నారు.వచ్చేది వైకాపానే నని ప్రగాఢ విశ్వాసంతో ఉన్నారు. కానీ దేవుడి స్క్రిప్ట్ తిరగరాయడంతో వారి ఆశలు ఆడి యాశలు అయ్యాయి. దీంతో మరో మార్గం కనుచూపు మేరలో పరిస్థితి లేక, తీవ్ర ఇబ్బందులు పడక తప్పదని నిర్ధారించుకొని, స్వప్రయోజనాల కోసం టిడిపి లోకి జెంప్ కాక తప్పలేదు. ఇది ఇలా ఉండగా కష్ట కాలంలో టిడిపి లోనే ఉండి పార్టీకోసం ఎన్నోత్యాగాలు చేసి అహర్నిశలు కష్టపడి టిడిపి గెలుపు కోసం కృషి చేసిన నాయకులకు న్యాయం జరిగేనా...వీరి రాకతో మొదటినుంచి టిడిపి నే కనిపెట్టుకొని ఉండే నాయకులకు అన్యాయం జధించిరుగుతుందనే చర్చ సాగుతోంది.

**ఇలా అయితే...:** 2019లో భారీ ఆధిక్యత సాధించి 2024లో చతికిల పడ్డ వైయ్ఎస్సార్సీపీ పరిస్థితి ఎదురవుతుందేమోనన్న ఆందోళన కూటమి ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల్లో మొదలైంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ జంపింగ్ రాజకీయం మరింత రసకందాయంలో పడే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే కూటమిలో ఉండే పార్టీల వారికి, జంపింగ్ బాబులకు మధ్య పోటీ పడే అవకాశం లేకపోలేదు. జగన్మోహన్ రెడ్డి వలె జంపింగ్ బాంబులను ప్రోత్సహించడం సరి కాదని కూటమి మద్దతుదారుల మాట.

## సెల్ ఫోన్ చెరలో విద్యార్థులు



ఎంచుకోవటం ఆ తరువాత జరిగిన పరిణామాలు మనందరికీ తెలిసిన విషయమే.

తరగతి గదిలో గురువు చెప్పే అంశాలపై శ్రద్ధ పెట్టాల్సిన విద్యార్థులు ఏకాగ్రత కోల్పోయి నిత్యం సెల్‌ఫోన్‌పై దృష్టిపెట్టి విలువైన సమయం వృధా చేస్తున్నారనేది పరిశోధకుల అభిప్రాయం. సెల్‌ఫోన్ విద్యార్థులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతున్నదని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ హెచ్చరించింది. దీనివల్ల దృష్టి మందగించటం, ఆందోళన కలగటం, సెల్‌ఫోన్‌తో ఎక్కువ సమయం గడపటం కోసం ఒంటరితనాన్ని ఆశ్రయించటం, నిద్రాభంగం, అనైతిక కార్యకలాపాలు, తద్వారా ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంది. అంతేకాక 'నోమోఫోభియా' అనే మానసిక వ్యాధికి గురౌతారని వైద్యులు సూచించటం ఆలోచించాల్సిన విషయం. స్మార్ట్ ఫోన్ వాడకంతో విద్యార్థులు, యువకులు అశ్లీల వీడియోలు చూస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. చేతిలో ఫోన్ ఉంటే మనుషులతో మాట్లాడటమే కరువై ఎప్పుడు ఫోన్ చూసుకుంటూ సమయం గడిపేస్తున్నారు. ఒక్క నిమిషం కూడా ఫోన్ లేకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. ఆ మధ్యకాలంలో మలేసియన్ ఆన్‌లైన్ జర్నల్ చేసిన అధ్యయనంలో విద్యార్థులు సుమారు మూడు నుంచి ఆరు గంటల విలువైన సమయాన్ని సెల్‌ఫోన్‌తో కాలక్షేపం చేస్తున్నారని తేలింది. ఇటీవల బెంగళూర్ లోని ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థుల స్కూల్ బ్యాగుల్ని పరిశీలిస్తే అందులో వివిధ రకాల మాదకద్రవ్యాలు, సిగరెట్లు, కండోమ్ ప్యాకెట్లు మొదలైనవి దొరకటం అందరినీ విస్మయానికి గురిచేసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వ యంత్రాంగం వెంటనే తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేయాలని నిర్ణయించిందంటే సమస్య తీవ్రత ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. మనిషి జీవితంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించేది 'టీనేజ్'. ఈ దశలోనే విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం చేయాలి. పిల్లల్లో వస్తున్న శారీరక, మానసిక మార్పులను పసిగట్టాలి. అభ్యసన లోపాలు, అసహజమైన పద్ధతుల్లో వారి ప్రవర్తన ఉన్నట్లు గమనిస్తే వెంటనే సక్రమ మార్గంలో నడిచేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి. విద్య పరమావధి వ్యక్తిత్వ వికాసం. కాబట్టి విద్యార్థి క్రియాశీలక భవిష్యత్తుకు ఆటంకం కల్పించే వస్తువుల పట్ల (సెల్‌ఫోన్, ఇతర మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు) జాగరూకత లేకపోతే విద్యావ్యవస్థ ప్రమాదంలో పడే ఆస్కారం ఉంది. అలాగే భవిష్యత్తులో వారు నేరాలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కల్గించే అవకాశం లేకపోలేదు. అందుకే పాఠశాల స్థాయి నుంచి డిగ్రీ లోపు విద్యార్థులకు తరగతి గదిలోకి సెల్‌ఫోన్ అనుమతించకుండా కఠిన ఆంక్షలు విధించాలి. సెల్ ఫోను మంచికి ఉపయోగించవచ్చు చెడుకి ఉపయోగించవచ్చు. కానీ అధిక శాతం చెడుకే ఉపయోగిస్తున్నారు. పూర్వకాలం లాగా సెల్ఫోన్లను కేవలం మాట్లాడుకోవడానికి మాత్రమే అవకాశం ఉంటే మర మనుషులు కాస్త మరలా మనుషులుగా మారతారని అభిప్రాయం అధిక సంఖ్యలో ఉంది. ఇంటర్నెట్ కేవలం కంప్యూటర్ కే అవకాశం కల్పిస్తే విద్యార్థులు, యువకుల జీవితాలు కాపాడిన వారు అవుతారని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అటు తల్లిదండ్రులు, ఇటు గురువులు విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ సెల్ఫోన్లను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలి లేకుంటే విద్యార్థుల జీవితాలు ప్రమాదంలో పడే అవకాశం ఎక్కువగా ఉంది.

## పొగాకు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

యశ్వంత్, పొగాకుబోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధరబాబు, పొగాకుబోర్డ్ అధికారులు, సీ టి ఆర్ డైరెక్టర్ యమ్ శేషుమాధవ్ వ్యాపార ప్రతినిధులు,రైతు నాయకులతో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మంత్రి దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు. ముఖ్యంగాఅదనపు పొగాకు పంట అమ్మకాలమీద 0శాతం అపరాద రుసుము మంజూరు చేయమని, బారన్ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ ను ప్రతి సంవత్సరం కాకుండా మూడు సంవత్సరాలకు పెంచమని,బారన్ కోటాను 50 క్వింటలకు పెంచమని, యస్ ఓ పి కి సబ్సిడీ అందించమని, లూజులీఫ్ బారన్ కు రెండు లైసెన్స్ లుకు బదులు ఒక్క లైసెన్స్ ను తీసుకోవాలని పొగాకు పంటకు క్రాప్ ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టమని పొగాకు బారన్ లకు సోలార్ కరెంటును సబ్సితో అందించ మని, బల్క్ షెడ్లకు సబ్సిడీ పెం చమని,ఇంకా రైతుల సంక్షేమానికి నిధులను పెంచాలని కోరారు. మంత్రి చాలా సానుకూల ముగా స్పందించినట్లు రైతు నాయకులు తెలిపారు. త్వరలో అనుమతులు మంజూరు చేయిస్తామని చెప్పినట్లు వారు తెలిపారు.

### శ్రీ నిధి రికవరీ టీం పర్యటనలో

## వెలుగు చూస్తున్న అక్రమాలు

చేసి వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. పేరుష జీతం తీసుకునేది ఒకరు అయితే విధులు మాత్రం ఇంకొకరు నిర్వహిస్తూ గ్రామాల్లో చక్రం తిప్పుతున్నారని పలువురు పొదుపు సంఘాల మహిళలు విమర్శిస్తున్నారు.మండల స్థాయి అధికారులకు ఇవ్వని తెలిసినా కూడా షాడో విఓఏలను వెనకేసుకొస్తూ...ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. **రహస్యంగా శ్రీ నిధి రికవరీ టీం సమావేశం...:** ఫోర్జరీ సంతకాలతో శ్రీనిధి లోన్లు లోన్లు చెయ్యాలంటే రూ.200 లేదా రూ.300 ఇవ్వాల్సిందే. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం శ్రీ నిధి రికవరీ టీం పర్యటించారు.ఈ సందర్భంగా శ్రీ నిధి లోన్లు తీసుకున్న పొదుపు సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించాల్సి ఉండగా ...రహస్యంగా విఓఏ ఇంట్లో 4 లేదా 5మందితో తూ..తూ మంత్రంగా సమావేశం నిర్వహించి చేతులు దులుపుకున్నారు.పలు పొదుపు సంఘాల మహిళలు తమకు తెలియకుండా ఫోర్జరీ సంతకాలతో శ్రీ నిధి లోన్లు తీసుకున్నారని ఆరోపించారు.శ్రీనిధి లోన్లు ఇవ్వాలంటే పొదుపు సంఘంలోని 10 మంది మహిళా సభ్యురాళ్ళు ఆమోదం తెలిపి సంతకాలు పెడితేనే లోను ఇవ్వడానికి అవకాశం ఉంటుంది.అలాంటిది కొన్ని పొదుపు సంఘాలలోని మహిళా సభ్యురాళ్ళ సంతకాలను ఫోర్జరీ చేసి శ్రీ నిధి లోన్లు తీసుకున్నట్లు తెలియచేశారు.ఈ విషయం ఎక్కడ బయటపడుతుందో అని 10 మంది పొదుపు మహిళా సభ్యులతో నిర్వహించాల్సిన సమావేశం 2 లేదా 3 మంది మహిళా సభ్యురాళ్ళతో నిర్వహించి మిగతా మహిళా సభ్యులు లేరని శ్రీనిధి రికవరీ టీం కి తెలియజేసినట్లు వారు తెలియచేశారు.ఇలాగే మరికొన్ని గ్రామాలలో కూడా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఇలా దొంగ సంతకాలతో పలు గ్రామాలలో అవకతవకలు పాల్పడుతున్న వారిపై వెంటనే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పొదుపు సంఘలా మహిళలు కోరుతున్నారు.ఈ విషయం పై వెలుగు ఏపిఎం నీ పెన్ పవర్ ప్రతినిధి చరవాని ద్వారా వివరణ కోరగా..మాట దటవేస్తూ సరైన వివరణ ఇవ్వకపోగా గతంలో అయిపొంది ఇచ్చాము అంటూ ఫోన్ కట్ చేశారు.వెంటనే వెలుగు శాఖ కు సంబంధించిన క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్ నీ వివరణ కోరగా ఇంతక ముందు ఎప్పుడూ ఇలాంటివి నా దృష్టికి రాలేదు ఇప్పుడే వచ్చింది కాబట్టి సోమవారం విచారణ చేపట్టి ఏవైనా అవకతవకలు జరిగినట్లయితే వెంటనే పై అధికారులకి తెలియచేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలియచేశారు.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పండగ

మీడియాతో మాట్లాడుతూ సోమవారం ఉదయం 6 గంటల నుండి సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానున్నదని పేర్కొన్నారు. ఒక్క రోజులోనే నూరు శాతం పింఛన్ల పంపిణీ








చేయాలని లక్ష్యంతో జిల్లా యంత్రాంగం సమయత్తమైనట్లు ఆయన వివరించారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి పింఛన్లు అందజేయనున్నట్టు వివరించారు. జిల్లాలో 313757 మంది లబ్ధిదారులకు రూ. 214.50 కోట్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకి కట్టుబడి పింఛన్ల పంపిణీ జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా 3వేలు ఉన్న సామాజిక పింఛన్లు 4 వేలకు పెంచడమే కాకుండా ప్రకటించిన నాటి నుండి ఏప్రిల్ మే జూన్ నెలలకు సంబంధించి వెయ్యి రూపాయలు చొప్పున రూ.3 వేల రూపాయలతో మొత్తం రూ. 7000 రూపాయలు ఇవ్వనున్నట్టు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, గత ప్రభుత్వ తప్పిదాల వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయని మంత్రి పేర్కొన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు. 2019 ఫిబ్రవరిలో తాను మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలోని మున్సిపాలిటీలు అభివృద్ధికి రూ. 5300 కోట్లతో ఒక ప్రాజెక్టును మంజూరు చేయడం జరిగిందన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో గత ప్రభుత్వం అదే ప్రాజెక్టుకు కేవలం 240 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు వివరించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు కేంద్రం నుండి రావాల్సి ఉన్నా గత ప్రభుత్వం నిధులకు సంబంధించిన బిల్లులు కేంద్రానికి అందించకపోవడంతో రాష్ట్రానికి రావాల్సిన రూ.1000 కోట్ల నిధులు ఆగిపోయాన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్లపై ముఖ్యమంత్రి కి ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మంత్రి నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రతినెల ఒకటి నుంచి ఐదో తేదీ వరకు కూడా పింఛన్లు ఇచ్చే వారిని, అలా కాకుండా ఒకటి రెండు రోజుల్లోనే ప్రతి ఒక్క లబ్ధిదారునికి పింఛన్లు అందించేందుకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. గ్రామస్థాయి సర్పంచ్ నుంచి జిల్లా స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పంపిన లేఖతో పింఛన్లను పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు అందరూ వేగంగా పింఛన్లను లబ్ధిదారుల ఇంటికి చేర్చాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా ఎమ్మెల్యే కొండయ్యకు ఆత్మీయ సన్మానం



**చీరాల, జూన్ 30,పెన్ పవర్:**

చీరాల ఎన్.ఆర్.అండ్ పి.ఎం. హైస్కూల్ వాకర్స్ అసోసియేష న్ ఆధ్వర్యంలో, రోటరీ కమ్యూనిటీ హాలు నందు, అసోసియేష న్ అధ్యక్షులు పోలుదాసు రామ కృష్ణ అధ్యక్షతన, చీరాల శాసన సభ్యులు ఎం.ఎం.కొండయ్య ఆత్మీయ సన్మాన సభ అత్యంత ఘనంగా జరిగింది. వాకర్స్ కి అవసరమైన వాకింగ్ ట్రాక్, పా ర్కు నందు గ్రీనరీ, కూర్చోవటా నికి సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయమని ఎమ్మెల్యే కొండయ్య ని కోరారు. వృద్ధాశ్రమాలకు, ఎ మ్మెల్యే కొండయ్య చేతులమీదు గా, 4 బస్తాల బియ్యం బస్తాల ను, వంగర పూర్ణచంద్రరావు, పచ్చిపులుసు వెంకటస్వామి సహకారంతో ఇప్పించారు.అన్న క్యాంటీన్ నిర్వహణకు వాకర్స్ అసోసియేషన్ వారు రూ.50 వేలు డొనేషన్ ప్రకటించారు. మ్మెల్యే కొండయ్య మాట్లాడు తూ, చీరాలను అభివృద్ధి పథం లో నడిపిస్తానని,అతి త్వరలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు, రేపు 1వ తేది నుండి అనేకరకాలైన పెంక్షన్లు,రామాపురం బీచ్, లా అండ్ ఆర్డర్, నిత్యం ప్రజలలో వుంటూ సమస్యలు తెలుసు కొని పరిష్కారం చేస్తానని, ఏదై నా సమస్య వుంటే, సున్నితం గా నా దృష్టికి తీసుకురావాలని, రాబోయే 5 సంవత్సరాలలో, జనరంజకమైన పాలన చూస్తా రని, వివాదాలు జోలికి వెళ్లన ని, ఎవరిని యిబ్బంది పెట్టన న్నారు. తదుపరి ఎమ్మెల్యే కొం డయ్యను శాలువాలతో ఘనం గా సత్కరించి, పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేశారు. కార్యక్ర మంలో అసోసియేషన్ అధ్యక్షు లు పోలుదాసు రామకృష్ణ, చా రుగుళ్ళ గురుప్రసాద్, మామి డాల శ్రీనివాసరావు, చీరాల కృ ష్ణమూర్తి, శీరాం రమేష్, దేగల తిరుపతిరావు, అమరా వీరాం జనేయులు, నారాయణమూర్తి, వాకింగ్ సభ్యులు, పార్టీ నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేత్ర,అవయవ, శరీర దానం పై అవగాహన సదస్సు..







**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జూన్,30.**

నేత్ర,అవయవ,శరీర దానం పై అవగాహన సదస్సు ఆదివారం నాడు కృష్ణా ప్రియ కన్వెన్షన్ సెంటర్ , బచ్చుల బాలయ్య సంజీవమ్మ ధార్మిక భవనంలో ప్రకాశం జిల్లా నేత్ర అవయవ,శరీర దాన ప్రోత్సాహకుల ఐక్య వేదిక ఒంగోలు, అమ్మ నేత్ర అవయవ శరీర దాన ప్రోత్సాహకుల సంఘం హైదరాబాద్ మరియు ధమ్మ చక్ర ఫౌండేషన్ కందుకూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు .పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు.అవయవ దాతల కోసం ఎదురు చూస్తున్న ఆభాగ్యులు వేల సంఖ్యలో మృత్యువుతో పోరాడుతున్నారని ప్రజలు స్వచ్ఛందంగా అవయవ దాతలుగా ముందుకు వచ్చి అటువంటి వారికి పునర్జన్మ ప్రసాదించివచ్చన్నారు.ఒంగోలు ప్రభుత్వ వైద్యకళాశాల మరియు రాష్ట్రంలో ఇతర వైద్య కళాశాల విద్యార్థులకు పరిశోధన నిమిత్తం మృతదేహాల కొరత వుందని, నైపుణ్య వంతులైన వైద్యులు తయారు కావాలంటే ప్రజలు స్వచ్ఛందంగా మృతదేహాలను వైద్య కళాశాలలకు దానం చేయాలని విజ్ఞప్తి చేశారు. దాతల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రులలో అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయడం గర్వకారణంగా ఉందని అన్నారు.ఐక్య వేదిక నాయకులు జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒంగోలు కేంద్రంగా పని చేయుచున్న సుమారు 30 ఆధ్యాత్మిక సంస్థలు, యోగ మండళ్ళు,ధ్యాన కేంద్రాలు,కార్మిక సంఘాలు,విశ్రాంత ఉద్యోగ సంఘాలు,ప్రజా సంఘాలు, సైన్స్ ప్రచార సంస్తలు, స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ వంటి ప్రముఖ సంస్తలు ఐక్య వేదికగా ఏర్పడి నేత్ర,అవయవ,శరీర దానం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు.సదస్సులో అమ్మ నేత్ర అవయవ శరీర దాన ప్రోత్సాహకుల సంఘం హైదరాబాద్ వ్యస్తాపక అధ్యక్షుడు గంజి ఈశ్వరలింగం ముఖ్య వక్తగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ తిరుమల రావు, డాక్టర్ మాధవి లత న్యాయ నిపుణులు పాల్గొని దాతల సందేహాలను తెలియజేశారు. పాల్గొన్నవారు స్వచ్ఛందంగా అవయవ దానం చేయటానికి ముందుకు వచ్చారు.దీంతో అవయవ దాతలు ఏర్పడిన సందేహాలను తెలియజేశారు.అలానే నేత్రదానం ఎప్పుడైనా చేయవచ్చని అలానే చనిపోయిన తర్వాత అవయవ దానం ఎంత త్వరగా ఇస్తే అంత మంచి జరుగుతుందని డాక్టర్లు, నిపుణులు తెలియజేశారు. హెచ్ఐవి,బ్లడ్ క్యాన్సర్, లివర్ సమస్యలతో బాధపడే వారు తప్ప ఇంకెవరైనా నేత్రదానం చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటి అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు,యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి వెంకటేశ్వర్లు, హరిత ప్రకాశం ఫౌండేషన్ నాయకులు పి.మోహనరావు,బి.కృష్ణ, జి.కోటేశ్వరరావు, పి.రమేషు,వైద్య కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గిద్దలూరు తాలూకా యూనిట్ అధ్యక్షులుగా వైపి రంగయ్య






**గిద్దలూరు, పెన్ పవర్ జూన్ 30**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గిద్దలూరు తాలూకా యూనిట్ అధ్యక్షులుగా వైపి రంగయ్య కార్యదర్శిగా సంధాని జానీ భాషా సహా అధ్యక్షులుగా విజయభాస్కర్ రెడ్డి కోశాధికారిగా రానా ప్రతాప్ మిగిలిన 17 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికవ్వటం జరిగినది ఈ కార్యక్రమానికి ఎలక్షన్ ఆఫీసర్ గా ఎస్వీ రమణారెడ్డి అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్గా ఏపీ రంగారెడ్డి అబ్జర్వర్ గా సయ్యద్ మసుద్ అలీ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి కార్యదర్శి వరకుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ అభినందనలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో పింఛనుదారుల అధ్యక్షులు జి రవీంద్రనాథ్ రెడ్డి గారు మెడికల్ సూపర్నెంట్ ఆదాం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో మూడు మండలాలకు సంబంధించిన ఉద్యోగులు పాల్గొన్నారు అనంతరం ఎన్నికైన కార్యవర్గ సభ్యులు శాసనసభ్యులు అశోక్ రెడ్డి ని కలిసి తమ సమస్యలను వివరించారు.

## గిద్దలూరు ఎమ్మెల్యే ను కలిసిన మార్కాపురం పోస్టల్ సూపరిండెంట్ జి వి శ్రీనివాసులు



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30**

గిద్దలూరు శాసన సభ్యులు ముత్తు ముల అశోక్ రెడ్డి ని మార్కాపురం పోస్టల్ సూపరిండెంట్ జి వి శ్రీనివాసులు ఆదివారంనాడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈసందర్భంగా మార్కాపురం పోస్టల్ సూపరిండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ తపాలాశాఖ అందిస్తున్న పథకాల ను గూర్చి ఎమ్మెల్యే కు వివరించి ఈ స్కీం లు ప్రజలకు చేరువయ్యేలా తోడ్పాటు అందించాలని కోరారు ఈ సమావేశం లో పోస్టల్ ఏ ఎస్పి మదన్మోహన్. గిద్దలూరు ఇన్స్పెక్టర్ టి. శ్రీనివాసులు.. కంబం ఇన్స్పెక్టర్ మహమ్మద్ అలీ.. గిద్దలూరు పోస్టుమాస్టర్ శ్రీధర్ రెడ్డి. కంబం పోస్టుమాస్టర్ ఎన్ రంగస్వామి రెడ్డి.. తదితరులు ఉన్నారు

## ముత్తుముల సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ 5 మంది కౌన్సిలర్లు





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30**

గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో వైసీపీకి చెందిన గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య మరో 5 మంది కౌన్సిలర్లు ఆదివారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి వారికీ టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిద్దలూరు అభివృద్ధికి అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో గిద్దలూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి, తెలుగుదేశం పార్టీలో చేరిన గిద్దలూరు పట్టణ కౌన్సిలర్లు పరుచూరి సుహాసిని, గర్రె సుజాత, దేమా చౌడేశ్వరి, పఠాన్ సయ్యద్ అలీఖాన్, షేక్ షేక్షావలి, ఉన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఉచిత మెడికల్ క్యాంపుకు అనుహ్య స్పందన

## డాక్టర్ అమ్మ సేవకు జనం నీరాజనం

**దర్శి, పెన్ పవర్ జూన్ 30**

తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమినేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నేడు ఆదివారం చేపట్టిన ఉచిత మెగా క్యాంపుకు జనం పోటెత్తారు. దర్శి నియోజకవర్గంలోని ఊర్ల నుండి వైద్య సేవల కోసం పెద్ద ఎత్తున హైస్కూల్ ఆవరణకు తరలివచ్చారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన మెడికల్ క్యాంపు సాయంత్రం 4.30 గంటల వరకు కిక్కిరిసి జనంతో కౌంటర్లన్నీ నిండిపోయాయి. విశ్రాంతి లేకుండా డాక్టర్ బృందం ప్రజానీకానికి వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు మెడికల్ కిట్లను అందజేశారు వచ్చిన రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలపకుండా ఫుడ్ ప్యాకెట్లు ఫ్రూట్స్ మంచినీరు నిర్విరామంగా అందజేసి ఏర్పాటులో ఎలాంటి లోపాలు లేకుండా మన పార్టీ శ్రేణులు, అధికారులు, వైద్య సిబ్బంది పనిచేశారు అక్కడ వైద్య శిబిరంలో దాదాపు 5260 ఓపీలు నమోదు అయ్యాయి అంతేకాక వారి బంధుమిత్రులతో పార్టీ శ్రేణులతో ఈ మంచి కార్యక్రమానికి అనుహ్యస్పందన లభించింది. జనం ఉదయం నుంచి జననేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వైద్యవృత్తి పరంగా చేపట్టిన ప్రజాసేవలో తొలి ఘట్టం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆమె సేవ కార్యక్రమానికి ఆశీర్వాదాలు అందించారు. మరోసారి గొట్టిపాటి



ఆడబిడ్డగా ప్రజా సేవకురాలుగా ప్రజలకు అవసరమైన వైద్య సేవ అందించి దర్శి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారని పలువురు వృద్ధులు పెద్దలు మాట్లాడుకోవడం కనిపించింది. రాజకీయాల కోసం కాకుండా ప్రజల కోసం ప్రజల అవసరాల కోసం ప్రజారాజ్యం కోసం ఈ మంచి మెడికల్ క్యాంపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ప్రజానేత నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డాక్టర్ లక్ష్మి చేపట్టిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు అనూహ్య స్పందన లభించింది.



**ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ...:** ఇది ప్రారంభం మాత్రమేనని ఈ తొలి అడుగు మాత్రమేనని ప్రజల ఆర్యోగం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం అని ప్రతినిత్యం నేను ప్రజలతో ఉండి ప్రజాసేవ కోసం నిరంతరం పాటు పడతానని వైద్యపరంగా నాకు తెలిసిన వైద్యం మాతోటి వైద్యుల సహకారంతో ప్రజలకు అవసరమైన ఈ మెడికల్ క్యాంపును చేపట్టానని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ తో పాటు డాక్టర్ కడియాల లలిత సాగర్ డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తదితర డాక్టర్ల బృందం వైద్య సేవలు అందించిన వారిలో ఉన్నారు.

# తల్లి పేరున మొక్క నాటండి, పర్యావరణాన్ని కాపాడండి

## – మన్ కీ బాత్ లో ప్రధాని పిలుపు – మన్ కీ బాత్ వీక్షించిన మహిళామోర్చా నాయికలు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, ఒంగోలు, జూన్,30**

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రధాని మోదీ ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని "ఏక్ పేడ్ మా కే నామ్" పేరుతో పిలుపునిచ్చారని భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బి. విజయ రావు తెలిపారు. ఈ ఆదివారం సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో మూడు నెలల విరామం తర్వాత ప్రధాని మోదీ తమ మనసులోని మాట "మన్ కీ బాత్ – 111వ ఎపిసోడ్" ఆల్ ఇండియా రేడియో ద్వారా ప్రజలతో పంచుకొన్నారు. ఆ కార్యక్రమాన్ని బి. విజయరావు మహిళా మోర్చా నాయకులతో తమ ఇంట వీక్షించారు. ఈ సందర్భముగా విజయరావు మోదీ మనసులోని మాటను వివరిస్తూ 10వ ప్రపంచ యోగా దినోత్సవమును ఘనంగా జరుపుకొన్నామని, జమ్మూ కాశ్మీర్ శ్రీనగర్ లో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారని తెలిపారు. పరాయి పాలకుల దౌర్జన్యాలను తీవ్రంగా వ్యతిరేకించిన పరాక్రమశాలులు సిద్ధో–కాన్హుల తిరుగులేని ధైర్యంతో ముడిపడి ఉన్న హూల్ దినోత్సవమును ఆదివాసీ సోదర సోదరీ మణులు జూన్ 30న జరుపుకొంటారని ప్రధాని వివరించారు. ధైర్యవంతులైన సిద్ధో– కాన్హు ల త్యాగం ఇప్పటికీ దేశప్రజలకు స్ఫూర్తినిస్తుందని ప్రధాని తెలిపారన్నారు. చరిత్రలో మరుగుపడిపోయిన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రధాని ప్రతినెల తమ మంకీ బాతులో వివరిస్తున్నారని విజయ రావు తెలిపారు. భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా ఇంచార్జి– జిల్లా కార్యదర్శి తీగల సత్యవతి, మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యురాలు ధనిశెట్టి పావని, దేవరపల్లి శ్రీలక్ష్మి, మద్దు అరవింద లక్ష్మి, శ్రీనివాసరావు, మాధవ తదితరులు మన్ కీ బాత్ వీక్షించారు.

# దేశాభివృద్ధికి ప్రధాని మోడీ పథకాలే మార్గదర్శకం

## జిల్లా బిజెపి అధికార ప్రతినిధి విజయలక్ష్మి స్పష్టం

**పొదిలి, పెన్ పవర్ జూన్ 30**

భారతదేశ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి స్పష్టం చేశారు. ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ఆదివారం నాడు పొదిలిలోని ఆమె స్వగృహంలో బిజెపి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ 1975 నుండి 77 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాని ఇందిరాగాంధీ ప్రభుత్వంలో విధించిన ఎమర్జెన్సీ వల్ల భారతదేశ పరువు ప్రతిష్టలు మంట కలసిపోయాయన్నారు తన అధికార దాహం కోసం అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని కాల రాసి వేసిందని విజయలక్ష్మి విమర్శలు గుప్పించారు అప్పట్లో ప్రజాస్వామ్యవాదులైన ఎంతోమంది నాయకులను ఇందిరా ప్రభుత్వం జైళ్ళ పాలు చేసిందని ఆమె తీవ్రంగా దుయ్యబట్టారు భారతదేశంలో రెండేళ్ల పాటు సాగిన కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనకు అనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఘోరంగా ఓడించారని విజయలక్ష్మి చెప్పారు దేశానికి పట్టిన అప్పటి చీకటి రోజులను గుర్తు చేసుకునేందుకు భారతీయ జనతా పార్టీ ప్రతి ఏటా ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తుందని ఆమె చెప్పారు భారతదేశ పరువు ప్రతిష్టలను ఇనుమడింపజేయడంలో ప్రధాని నరేంద్ర మోడీ పూర్తిస్థాయిలో విజయవంతమయ్యారని విజయలక్ష్మి కొనియాడారు భారత దేశ ఔనిత్యాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని ఆమె స్పష్టం చేశారు




భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ద్వారానే భారత దేశ అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని విజయలక్ష్మి చెప్పారు ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి పివి కృష్ణారావు అధ్యక్షత వహించారు సమావేశంలో సీనియర్ బిజెపి నాయకులు మాగులూరి రామయ్య ఆకుపాటి లక్ష్మణ, సూరెడ్డి శ్రీనివాసరెడ్డి, సిహెచ్ శ్రీనివాసులు, పువ్వాడ నారాయణ, కిలారి శ్రీనివాసరావు, గుమ్మళ్ల సుబ్బారావు, కే వెంకటేశ్వర్లు, టి సురేష్, లింగాల నాగరాజు, మహిళా మోర్చా నాయకురాలు దాసరి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణలను నివారణకు కలిసి పనిచేద్దాం మాజీ ఎమ్మెల్యేతో ఎమ్మెల్యే కావ్య



**కావలి పెన్ పవర్ జూన్ 30**

ప్రతినిధి రాష్ట్ర లో 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కావలి నియోజకవర్గం ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఎక్కడ మెజార్టీని అందించారు. కావలి నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సుమారు 1760 ఎకరాల భూమిని కన్వర్షన్ చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వ్యాపారాన్ని అడ్డగోలుగా చేశారని ఈ లేవుట్లలో సుమారు ప్రభుత్వ భూమి కొన్ని వందల ఎకరాలు ఉందని ఈ ప్రభుత్వ భూమిని కాపాడుకోవడానికి మరియు ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి అప్ప చెప్పేందుకు ఈ మధ్యకాలంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రభుత్వ భూమిని ఆక్రమణలను నివారించేందుకు నేను సిద్ధము అని ఒక పాత్రికేయుల సమావేశంలో చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి అప్పచెప్పేందుకు నేను సిద్ధంగా ఉన్నానని నేను మీ దగ్గర కైనా వస్తానని లేకపోతే మీరు నా దగ్గరకు వస్తే సగరువంగా ఆహ్వానిస్తానని ఇద్దరు కలిసి ఈ ప్రభుత్వ భూమిని ఎవరైతే ఎవరైతే ఆధీనంలో ఉన్నాయో... అక్కడి నుంచి విడిపించి ప్రభుత్వానికి అప్పజెప్పడానికి నేను సంసిద్ధంగా ఉన్నానని.. మీరు ఎప్పుడైనా సరే అంటే నేను సిద్ధం... అని తెలిపారు. ఒకవేళ మీరు వచ్చిన రాకపోయినా ప్రభుత్వ భూమిని మాత్రం ప్రభుత్వానికి తప్పక అప్పచెప్తామని దీంట్లో రాజీ పడే ప్రసక్తే లేదని పాత్రికేయుల సమావేశంలో ఆదివారం తెలిపారు. అంతేకాకుండా టిడిపి తరఫున ఎవరున్నా వైసీపీ తరఫున ఎవరు ఆధీనంలో ఉన్న ఆ భూములను కలిసి ప్రభుత్వానికి అప్పజెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని దానికి సంబంధించిన నుడ, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ తదితర అధికార యంత్రాంగాన్ని వెంటపెట్టుకొని వెళదామని అక్రమార్కుల పని పడదామని ఆయన తెలిపారు. కావలి యువతకు మత్తు నుంచి విముక్తిని కల్పించి వారి బంగారు భవిష్యత్తుకి బాట వేద్దామని ఇంకో సందర్భంగా ఆయన తెలిపారు.

కావలిలో యువత మత్తుకి గంజాయి కి బానిసలైపోయి, ముక్కు పచ్చలారని జీవితాన్ని తమకు తామే సర్వనాశనం చేసుకుంటున్నారని, ఆ ముఠాని అరికట్టించి ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గంజాయి, డ్రగ్స్ రహిత కావలిగా చేయడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగిద్దామని ఎమ్మెల్యే తెలిపారు. కావలి పట్టణ ప్రజలు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ఇచ్చి బాధ్యత పెంచారని, అందుకు కావలి పట్టణ ని కనకపట్నంగా, పర్యాటక, పారిశ్రామిక కేంద్రంగా యువతకు ఉపాధి కల్పించేందుకు మరియు రైతులకు రెండు కార్లు పంట సాగు యోగ్యంగా అభివృద్ధి చెందాలనదే తన ఆకాంక్షని మాఫియా ముసుగు తిరుగుతున్న వారి భరతం త్వరలో పడతామని ఎమ్మెల్యే తెలిపారు.

## 39991 పెన్షన్లుకుగాను 27 కోట్ల 11 లక్షల 35 వేల 500 సిద్ధం

### గిద్దలూరు నియోజకవర్గ పెన్షన్లు పంపిణీ స్పెషల్ ఆఫీసర్ డి. నాగజ్యోతి



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30**

గిద్దలూరు నియోజకవర్గంలో 6 మండలాలు మరియు ఒక్క మున్సిపాలిటీ గాను మొత్తం 39991 పెన్షన్లు ఉన్నాయని అందుకు గాను 27 కోట్ల 11 లక్షల 35 వేల 500 రూపాయలు బ్యాంకుల నుండి డ్రా చేసి లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేయటం జరిగిందని. గిద్దలూరు నియోజకవర్గ పెన్షన్లు పంపిణీ స్పెషల్ ఆఫీసర్ డి.నాగజ్యోతి తెలిపారు. జూలై 1టిన పెరిగిన పెన్షన్ అమౌంట్ ను సచివాలయ ఉద్యోగులు , ఇతర గవర్నమెంట్ ఉద్యోగులు ఉదయం 6 గంటల నుండి ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్దారులకు పంపిణీ చేయుట జరుగుతున్నది పెన్షన్ అమౌంట్ తో పాటు గౌరవ ముఖ్యమంత్రి లబ్ధిదారులకు వ్రాసిన లెటర్ కూడా వారికి అందించడం జరుగుతుందన్నారు. జులై 1వ తారీఖునే 95% పెన్షన్ పంపిణీ పూర్తి చేయవలసి ఉందని మిగిలి ఉంటే జులైన 2న పంపిణీ చేయవలసి ఉంటుందన్నారు ఎవరైనా పెన్షన్దారులు ఇతర ప్రదేశాలకు వెళ్లి ఉంటే వారు కూడా రేపు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. నియోజకవర్గంలో సోమవారం పెన్షన్ పంపిణీకి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని నాగజ్యోతి తెలిపారు.

## కండ్లగుంటకు మెమొంటోను బహుకరించిన శాసనసభ్యులు కావ్య




**కావలి పెన్ పవర్ జూన్ 30**

అంతర్జాతీయ డాక్టర్ దినోత్సవం సందర్భంగా ఆదివారం రెడ్ క్రాస్ లు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన ము ప్రాణదానమని ప్రతి ఒక్కరూ రక్త దానం చేయుటకు యువత ముందుకు రావాలని ఈ రోజుల్లో ప్రమాదాలకు గురైన వ్యక్తులకు అత్యవసర చికిత్స కొరకు రక్తము ఎంతో కొరతగా ఉందని ఒకరు రక్తం దానం చేసినందు వల్ల ఇంకొకరి ప్రాణాల్ని, వారి కుటుంబాలని కాపాడిన వారమవుతామని, రక్త దానం చేయడానికి యువత ముందుకు రావాని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే రెడ్ క్రాస్ అత్యధిక సార్లు రక్తదానం చేసిన మాజీ సోమశిల ప్రాజెక్టు డైరెక్టర్ కండ్లగుంట మధుబాబును ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆర్టీవో సీనా నాయక్ శాలువాతో సత్కరించి, మెమొంటోను అందజేయడం మేముంటోను అందజేశారు. మధుబాబు సుమారు 65 సార్లు రక్తదానం చేసినట్లు వారు తెలిపారు.

## కావలి శాసనసభ్యులు కావ్యాని కలిసిన బి. అయ్యల్ రెడ్డి

**కావలి పెన్ పవర్ జూన్ 30**

కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డిని ఆదివారం శ్రీ సాయి కళాశాల వ్యవస్థాపకులు అయ్యల్ రెడ్డి మరియు వారి అధ్యాపక సిబ్బందితో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బుక్కెను అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# విధి నిర్వహణలో ప్రజలకు సముచిత సేవాలందిస్తే

**సన్మానాలు పురస్కారాలు వాటంతట అవే వరిస్తాయి**

**మెయిల్ ఓవర్సీర్ రాజయ్య పదవి విరమణ కార్యక్రమంలో**

**మార్కాపురం డివిజన్ ఎస్పి జి.వి శ్రీనివాసులు**

**రాజయ్యకు ఘనంగా పదవి విరమణ వీడ్కోలు**





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30**

ప్రభుత్వ ఏ ఉద్యోగి అయిన తన కు కేటాయించిన పనిని అంకితభావంతో నిర్వహించి ప్రజలకు సముచిత సేవలు అందిస్తే సన్మానాలు అవార్డులు పురస్కారాలు వాటంతట అవే వరిస్తాయని మార్కాపురం పోస్టల్ సూపరింటెండెంట్ గి వి శ్రీనివాసులు పేర్కొన్నారు గిద్దలూరు సబ్ డివిజన్ లో మెయిల్ ఓవర్సెర్ గా 32 సంవత్సరాలు గా విధులు నిర్వహించి ఆదివారం పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాల లో ఉద్యోగ భాద్యత లు చేపట్టిన నాటినుంచి ఆ ఉద్యోగ పదవిని అంకితభావంతో నిర్వహిస్తే డిపార్ట్మెంట్ అధికారుల మన్ననల తోపాటు ప్రజాఆశీస్సు లు తప్పక లభిస్తాయని అందుకు మెయిల్ ఒవర్సెర్ గా పదవీవిరమణ చేస్తున్నా రేగలగడ్డ రాజయ్య అందుకు నిదర్శనం అన్నారు జీడీఎస్ గా తపాలా శాఖలో చేరి అంచలంచలుగా ఎదిగి తపాలా శాఖలోని ఉన్నతాధికారుల మన్ననలు పొందారని తన బాధ్యతలను ఎవరిని నొప్పింపక అంకిత భావం తో నిర్వహించారన్నారు పదవి విరమణ చేసిన ఆర్ రాజయ్య అందరికి ఆదర్శ ప్రాయుడన్నారు. రాజయ్య సేవలను పలువురు వక్తలు కొనియడారు రాజయ్య ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమానికి గిద్దలూరు పోస్టుమాస్టార్ శ్రీధర్ రెడ్డి అధ్యక్షత వహించగా ఎస్ రంగస్వామి రెడ్డి వ్యాఖ్యాతగా వ్యవహించారు. ఐ పిఓ టి శ్రీనివాసులు శ్రీహరి శ్రీధర్ కంభం ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఆలీ ఏ ఎస్పీ మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు ఈ సంధర్భంగా రాజయ్య ను తపాలా శాఖ అధికారులు పులమాలలు దుశ్శాలువలతో ఘనంగాసత్కరించి జ్ఞాపికలను బహుకరించారు అనంతరం రాజయ్య బంధువులు అత్కరిచి అభిమానం చాటుకున్నారు.

## ఆర్ టి సి అభివృద్దే ధ్యేయంగా అందరూ పని చేయాలి

**పొదిలి ఆర్ టిసి డి ఎం సుందర రావు**

**పొదిలి, పెన్ పవర్ జూన్ 30**

ఆర్ టి సి అభివృద్ధి ధ్యేయంగా అందరూ పనిచేయాలని పొదిలి ఆర్ టి సి డిపో మేనేజర్ జె సుందర రావు కోరారు ఆదివారం నాడు పొదిలి డిపోకు చెందిన ఆరుగురు కార్మికులు పదవి విరమణ జరిపారు ఈ సందర్భంగా డిపోలోని గ్యారేజీలో ఏర్పాటు చేసిన ఉద్యోగుల వీడ్కోలు సభకు డిపో మేనేజర్ సుందర రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు సభకు ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు కుమార్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుందర రావు మాట్లాడుతూ రవాణా పరంగా రాష్ట్రంలో ఆర్ టి సి కి ప్రజల్లో మంచి పేరుతో పాటు నమ్మకం ఉందన్నారు ఆర్టిసి సిబ్బంది కూడా ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే విధంగా గట్టి కృషి చేయాలని తద్వారా కార్పొరేషన్ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని కోరారు తమ డిపోకు చెందిన ఆరుగురు కార్మికులు పి జె ఖాన్, సయ్యద్ మీరావలి, టి వెంకటేశ్వర్లు, ఏవి రావు,, ఎం కోటయ్య, మంగపతి లు పదవీ విరమణ చేయడం తనకు వ్యక్తిగతంగా బాధాకరంగా ఉందన్నారు అయితే ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అందువల్ల పదవీ విరమణ చేసిన కార్మికులు తమ శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని డిపో



మేనేజర్ సుందర రావు సూచించారు అనంతరం పదవీ విరమణ చేసిన ఆర్ టి సి ఉద్యోగులకు శాలువలతో సత్కరించి తమ వీడ్కోలు చెప్పారు ఈ సభలో మెకానికల్ ఫోర్ మెన్ నాగరాజు, ట్రాఫిక్ విభాగపు అసిస్టెంట్ డిపో మేనేజర్ ధనలక్ష్మి, వివిధ యూనియన్లకు చెందిన నాయకులు, పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగుల కు చెందిన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి శాసనసభ్యులు కావ్యా కృష్ణారెడ్డిని కలిసిన ఏపీటీఎఫ్ నాయకులు





**కావలి పెన్ పవర్ జూన్ 30**

కావలి శాసనసభ్యునిగా నూతనం గా ఎన్నిక అయిన కావ్యా కృష్ణారెడ్డి ని ఆదివారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పువ్వడి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రాథమిక విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న 117 ను రద్దు చేసి ప్రభుత్వ బడులను కాపాడాలి అని, అలాగే "తల్లికి వందనం" కార్యక్రమం కేవలం ప్రభుత్వ బడులలో చదివే పిల్లలకు మాత్రమే వర్తింప చేయాలి అని వినతి పత్రాన్ని అందజేశారు. శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి రావడం లో ఉపాధ్యాయులు, ఉద్యోగుల కీలక పాత్ర పోషించారని అలాగే మంత్రి లోకేష్ ఉపాధ్యాయ సంఘాలతో ఒక ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేసి వాళ్ళ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు ఎడ్యుకేషన్ మంత్రిగా తీసుకోవడం అందుకోసమని అని, మీ డిమాండ్ లు తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. పి. టి.ఎఫ్ నాయకులు కృష్ణయ్య, నరసింహారావు, రఘునాథ రెడ్డి, రమణ, వైవీ నాగేశ్వర రావు, సుబ్బారావు, మధుసూదన్ రావు, సంజీవ్, రఘు, కావలి, జలదంకి, బోగోలు, కావలి పట్టణము అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మరియు పెద్ద సంఖ్యలో ఏపీటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**సిఐ రామ్ నాయక్‌ను ఘనంగా**

## సత్కరించిన గుంటగాని, బద్దిపూడి



**పెన్ పవర్ పామూరు జూన్ 30**

ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ సుమిత్ సునీల్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా ఆదివారం పామూరు మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నాయక్ ను ఆంధ్రప్రదేశ్ రైతు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో పూలమాలలో శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా గుంటగాని పేతురి మాట్లాడుతూ దళితుల సమస్యలను సిఐ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సిఐ రామ్ నాయక్ మాట్లాడుతూ దళితుల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు గుంటగాని రాంప్రసాద్ , స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకసాని రవి , స్టేట్ మహిళా యూత్ ప్రెసిడెంట్ ఎం. నాగలక్ష్మి , ప్రకాశం జిల్లా అధ్యక్షులు బద్దిపూడి మార్క్ , ప్రకాశం జిల్లా ఎస్టి యూత్ అధ్యక్షులు జగన్నాథం మల్లికార్జున , జిల్లా యూత్ అధ్యక్షులు నల్లబోతుల మహేష్ , ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలు జక్కుల వెంకటలక్ష్మి , కనిగిరి డివిజన్ అధ్యక్షులు కొమారి , ఇశ్రాయేలు , కనిగిరి డివిజన్ ఉపాధ్యక్షులు తాతపూడి ఎలీషా , పామూరు మండల అధ్యక్షులు మల్లెల రాజారావు , పామూరు మండలం ఉపాధ్యక్షులు తాతపూడి రోశయ్య , పామూరు టౌన్ మహిళా అధ్యక్షురాలు వేమారపు మరియమ్మ , పామూరు మండల యూత్ అధ్యక్షులు శేషం పురుషోత్తం , పామూరు మండల ఆర్గనైజ్ కమిటీ అధ్యక్షులు కోలనీడి మాలకొండయ్య , యూత్ కమిటీ సభ్యులు తాతపూడి నర్సయ్య , నాగిపోగు రాజుగారు, తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు నాగిపోగు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగంలో ఉన్న సమయంలో చేసిన సేవలు ఉద్యోగ విరమణ తరువాత ప్రజా హృదయాల్లో నిలిచిపోతాయి

**ఉద్యోగ విరమణ కార్యక్రమం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30**

గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో నక్కా వెంకట కృష్ణ యొక్క ఉద్యోగ విరమణ కార్యక్రమానికి కొమరోలు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నంద్యాల శ్రీనివాసులు అధ్యక్షత వహించగా. ఈ కార్యక్రమానికి గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొని పదవీ విరమణ పొందుతున్న నక్కా వెంకట కృష్ణ గురించి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి, సమాజానికి వీరు చేసిన సేవలను ప్రశంసించారు. తదనంతరం పదవి విరమణ చేస్తున్న నక్కా వెంకటకృష్ణ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బంధు- మిత్రులు, రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, పూర్వ విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని వీరి ఉద్యోగ బాధ్యతను ప్రశంసించి ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమానికి గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, గిద్దలూరు మండల జడ్పిటిసి బుడత మధుసూదన్ రావు, కౌన్సిలర్ భూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, వేణు గోపాల్ స్వామి దేవస్థాన అధ్యక్షులు ఓ. వెంకటయ్య, యావా స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ మొర్రి.పిచ్చయ్య, కాటంరాజు దేవస్థాన అధ్యక్షులు పల్లెబోయిన వెంకట్రారాజు, జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు గురు ప్రసాద్ , యాదవ ఎంప్లాయిస్ అధ్యక్షులు రవికాంత్ తదితరులు పాల్గొని నక్కా వెంకట కృష్ణ గారి గురించి ఉపన్యాసించి ఘనంగా సన్మానించారు.

## 'సేవా స్ధంబ్' జిల్లా కమిటీ ఎన్నిక..

**స్టాఫ్ రిపోర్టర్ ,పెన్ పవర్,ఒంగోలు, జూన్,30.**

'సేవా స్ధంబ్' జాతీయ సంస్థ జిల్లా కార్యవర్గం ఎన్నిక ఆదివారం అంబేద్కర్ భవన్ లో జరిగింది. ఈ సర్వ సభ్య సమావేశంలో నూతన జిల్లా కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన సేవా స్ధంబ్ అధ్యక్షుడు సిహెచ్ సుధీర్ బాబు మాట్లాడుతూ ఈ చారిత్రక జాతీయ సంస్థను 1969 లో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య న్యూఢిల్లీలో రిజిస్టర్ చేసి, ఏర్పాటు చేశారన్నారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఈ జాతీయ ఆర్గనైజేషన్‌లో దేశ వ్యాప్తంగా లక్షల మంది సభ్యులున్నారని తెలిపారు.'సేవా స్ధంబ్' అనగా ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ షెడ్యూల్ క్యాస్ట్/ట్రైబ్స్,బ్యాక్ వర్డ్ మైనారిటీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 4177/1969-70/ అని వివరించారు.నూతనంగా ఎన్నికైన సేవా స్ధంబ్ జిల్లా కమిటీ లో ప్రెసిడెంట్ గా సిహెచ్ సుధీర్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రాఘవయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ మొగిలి దేవ ప్రసాద్,ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ ఐనంపూడి నరసింహం, జనరల్ సెక్రటరీ కే.బాలాజీ రావు,పిఆర్ఓ ఎం.కోటేశ్వర రావు, ట్రెజరర్ ఎల్.రఘు, వైస్ ప్రెసిడెంట్స్ ఎన్.శ్రీనివాసరావు, పి.బ్రహ్మనందం,ఎల్.ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీస్ వై.సుబ్ర



హ్మణ్యం, కె.శిరోమణి,కె.రాజేశ్వరి,డి.ఉషారాణి. గౌరవ సలహాదారులుగా ఎంఎస్ఎస్ అశోక్ బాబు అడిషనల్ ఎస్పీ,డా.సిహెచ్ సుధాకర్ బాబు, రిమ్స్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్, డా.బక్కమంతుల వినయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు, బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం, పర్రె వెంకట్రావు, బిటిఎ రాష్ట్ర కార్యదర్శిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ నిర్మాణాత్మకంగా జిల్లాలో ఉన్న అన్ని శాఖల్లో పనిచేస్తున్న బహుజన ఉద్యోగులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

## కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి



**వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్,జూన్ 30**

జాబ్ కార్డు కలిగిన ఉపాధి కూలీలకు తప్పనిసరిగా పనులు కల్పించాలని ఎంపీడీవో శేషగిరిరావు తెలియజేశారు. ఆదివారం ఉపాధి పనుల ఆడిట్ లో భాగంగా మండలంలోని పెరవలిపాలెం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనుల ద్వారా పనులు చేసినటువంటి కూలీలకు వేతనాలు అందిన విధానాలను, సామాజిక పెన్షన్ ల పంపిణీకి సంబంధించి వివరాలను ఆడిట్ బృందం తనిఖీ చేసిందన్నారు.ఆడిట్ జరిగిన విధానాలను గ్రామ సభలో చదివి వినిపించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విష్ణుమొలకల వెంకటరెడ్డియ్య,వైస్ ఎంపీపీ శివపార్వతి, ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

**పదవీ విరమణ కార్యక్రమాలలో**

## ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30**

గిద్దలూరు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 34 సంవత్సరాలు సేవలు అందించి ఆదివారం పదవీ విరమణ చేసిన పట్టణానికి చెందిన ఎం సి ప్రేమ్ సాగర్ విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో హెచ్ ఎం నక్కా వెంకట కృష్ణ ల పదవీ విరమణ కార్యక్రమాలలో గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని వారి ఇరువురికి పూలమాల శాలువాలు వేసి ఘణంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంతక్రియలకు సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ 11 వేలు ఆర్థిక సహాయం..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు జూన్,30**

ఒంగోలు మండలం ఉలిచి గ్రామానికి చెందిన అన్నపురెడ్డి హనుమంతు రావు. (45)గుండెపోటుతో మరణించారు.ఇతను రోజువారీ పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తుంటారు.ఆకస్మికంగా కుటుంబానికి ఆసరాగా ఉన్న వ్యక్తి మృతి చెందటంతో దిక్కు తోచని స్థితిలో కుటుంబం ఉంది. అంత్యక్రియలు కు ఆ కుటుంబం ఇబ్బంది పడుతున్న విషయం సూర్య శ్రీ ట్రస్ట్ సలహాదారుడు మండవ సుబ్బారావు దృష్టికి రావటంతో ట్రస్ట్ కార్యదర్శి షేక్ సర్దార్ భాష దృష్టికి తీసుకువెళ్ళి ప్రవాస భారతీయుడు బాబు బాల సహకారంతో 11 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో సూర్య శ్రీ ట్రస్ట్ సలహాదారుడు మండవ సుబ్బారావు,కార్యదర్శి షేక్ సర్దార్ భాషా, చుంచు సింగయ్య, యెర్రంనేని వెంకట శేషయ్య, చుంచు లక్ష్మీనాయణ,మన్నె హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పై దర్శి నియోజకవర్గం లోని 5మండలాల ఎంపీడీఓస్ తో డా గొట్టిపాటి లక్ష్మీ ప్రత్యక భేటీ**



**దర్శి,పెన్ పవర్ జూన్ 30**

దర్శి నియోజకవర్గం లో జూలై 1 నుంచే పెంచిన పెన్షన్లు ఇంటి దగ్గర ఇచ్చే కార్యక్రమం పైన 5మండలాల ఎంపీడీఓస్ తో సమావేశం ఏర్పాటు చేసి తగు చూచనలు చేశారు. జులై 1న ఉదయం 6 గంటలకే పింఛన్ల పంపిణీ ప్రారంభమవ్వాలి. పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు. తొలిరోజే 100 శాతం పింఛన్లు పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేయాలి. పింఛన్‌తో పాటు సీఎం లేఖను లబ్ధిదారులకు ఇవ్వాలి. అర్హులైన అందరికీ నేరుగా ఇంటి వద్దకు తీసుకెళ్లి జూలై 1న ఎన్టీఆర్ భరోసా పింఛను ?7,000 అందజేయాలని అధికారులకు ఈ సందర్భంగా డాక్టర్. గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

## కారు' మోటారు సైకిల్ ఢీ

**మోటారు సైకిలిస్టు అక్కడికక్కడే మృతి**

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30**

రాచర్ల మండలం చెర్లోపల్లి సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది కారు ద్విచక్ర వాహనం ఢీ,కొనగా ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతిచెందాడు మృతుడు బేస్తవారిపేట మండలం మోక్షగుండం గ్రామానికి చెందిన గురవయ్య(60)గా పోలీసులు గుర్తించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పూర్తి సమాచారం తెలియాల్సివుంది.



## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి ఘన స్వాగతం

కొమరోలు మండలంలోని తాటిచర్ల పంచాయతీలో
పర్యటించిన ముత్తుముల అశోక్ రెడ్డి
మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్
ఆధ్వర్యంలో ఘన స్వాగతం
బైక్ ర్యాలీ లో పాల్గొన్న ముత్తుముల అశోక్ రెడ్డి





**కొమరోలు పెన్ పవర్ జూన్ 30**

గిద్దలూరు నూతన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం కొమరోలు మండలంలోని తాటిచర్ల పంచాయతీలో పర్యటించారు. శాసనసభ్యులు గాఎన్నికైన ముత్తుముల అశోక రెడ్డి కొమరోలు మండలంలో ఆదివారం తొలిసారిగా పర్యటించారు .ఆ సందర్భంగా ఆయనకు కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో తాటిచర్ల మోటు వద్ద ఘన స్వాగతం లభించింది .ఆ సందర్భంగా ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు ముత్తుముల అశోక్ రెడ్డి కి పూల మాలలు, శాలువాలతో సన్మానించి దారి పొడవున పూల వర్షం కురిపించారు .అనంతరం ఆయన గోవింద పల్లె వరకు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. గోవిందపల్లి గ్రామంలో ప్రజలు అశోక్ రెడ్డి కి ఘన స్వాగతం పలుకుగా , మహిళలు హారతులతో ఆహ్వానించారు. ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి తో పాటు పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన చిన్నారులను పరామర్శించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, కడియాల లలిత్సాగర్



**దర్శి, పెన్ పవర్ జూన్ 30:**

ఆదివారం దర్శి మండలం, తూర్పు వీరయపాలెం గ్రామం లో ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన ఆ కుటుంబాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న కూటమినేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ,డాక్టర్ కడియాల లలిత్ సాగర్ లు ఆ కుటుంబాలకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతి చెందిన చిన్నారుల వివరాలు :దర్నాసి విరమణికంఠ (10 సం,,లు) (పొదిలి మండలం - వేలూరు గ్రామం) పులిమి రాఘవ (12సం,,లు) అద్దంకి మండలం - వెలమూరిపాడు) చిన్నారులు తూర్పు వీరయపాలెం లోని అమ్మమ్మ గారి ఇంటికి వచ్చి ఈ సంఘటన జరిగినట్లు దర్శి ఎస్ఐ సుమన్ వివరాలు తెలియజేశారు.

## పింఛన్ల పంపిణీ ఉదయం ఆరు గంటలకే నమోదు కావాలి - డీ.ఎల్.పీ.ఓ కృష్ణమోహన్

**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 30**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ఉదయం ఆరు గంటలకే నమోదు కావాలని డీ.ఎల్.పీ.ఓ కృష్ణమోహన్ అన్నారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియపై మండలంలోని వివిధ గ్రామ సచివాలయాలను ఆదివారం డీ.ఎల్.పీ.ఓ, ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావుతో కలసి పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మండలం పరిధిలో గల మోచర్ల, గుడ్లూరు-1, గుళ్లపాళెం సచివాలయాలను తనిఖీచేసి, పింఛన్ల పంపిణీ ఏర్పాట్లపై ఆరాతీసి, రికార్డులను పరిశీలించారు. డీ.ఎల్.పీ.ఓ కృష్ణమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమాన్ని ఎటువంటి తప్పిదాలకు తావులేకుండా నిర్వహించాలని, ఉదయం 6 గంటలకు పెన్షన్ పంపిణీ నమోదు కావాలని ఆదేశించారు. ముఖ్యంగా తొలిరోజే నూరుశాతం పెన్షన్ల పంపిణీ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. దీనికి సంబంధించిన సాంకేతిక పరికరాలను సిబ్బందికి అందించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. బ్యాంకుల నుండి నగదు డ్రా తీసియున్నారా, బయోమెట్రిక్ యంత్రాలు, వాటి యాప్ లు తదితరాల గురించి అడిగి తెలుసుకున్నారు. పింఛన్ల పంపిణీ సమయంలో రసీదులు తప్పక ఇవ్వాలన్నారు. అదనపు సిబ్బందికి బయో మెట్రిక్ యంత్ర పరికరం వినియోగంపై శిక్షణ గురించి ఎంపీడీఓ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కె.వెంకటేశ్వర్లు , సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకో- సమస్య పరిష్కార మార్గాన్ని ఎంచుకో

**- తాలిబన్లు ఎవరో ప్రజలకు తెలుసు**
**- తూనుగుంట్ల సాయిబాబా.**



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూన్ 30**

తాలిబన్లు ఎవరో వేమూరు నియోజకవర్గ ప్రజలకు తెలుసునని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా అన్నారు.గత శనివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ పరిధి లోని అద్దేపల్లి గ్రామంలో జరిగిన దురదృష్టకర సంఘటన సందర్భంగా వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు శనివారం రాత్రి సంఘటనా స్థలానికి విచ్చేసి అక్కడ ఉన్న ప్రజలను యువతను ఉద్దేశించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం పట్ల ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.సమావేశానికి గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ జరిగిన దుర్ఘటనకు సంబంధించి సమస్య పరిష్కారానికి ఆలోచించకుండా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సమంజసమా అని ఆయన ప్రశ్నించారు. మీరు మాట్లాడిన తాలిబన్లు అనే మాట ఈరోజు గుర్తుకు వచ్చిందా మీకు,గత ఐదు సంవత్సరాలుగా గుర్తుకు రానిది నేడు రావడం ఆశ్చర్యంగా ఉంది. మీరు ప్రశాంతంగా ఉన్న భట్టిప్రోలు గ్రామానికి, ప్రకాశం జిల్లా నుంచి జనాలను తీసుకువచ్చి భట్టిప్రోలులో అలజడు లు సృష్టించాలని మీ యొక్క అభిమతమా, ఇతర ప్రాంతాల నుండి జనాలను తీసుకువచ్చి ఇక్కడ ఏదో చేయాలని చూస్తే,ఎక్కడి వారెవరు గాజులు తొడుక్కోని లేరు అశోక్ బాబు గారుఇది గుర్తుంచుకోండి.మీ రాజకీయ జీవితంలో ఒక వార్డ్ మెంబర్ గా కూడా గెలవని మీరు నన్ను విమర్శించడం తగదు.నాకు భట్టిప్రోలు గ్రామానికి మండలానికి 40 సంవత్సరాలుగా అవినాభావ సంబంధం ఉంది.మా కుటుంబంలో వార్డు మెంబర్ లుగా, ఉపసర్పంచిగా, సర్పంచ్ గా, ఎంపీటీసీగా,ఎంపీపీగా ప్రజలచే ఎన్నిక కాబడి ప్రజా సేవకు అంకితమైన కుటుంబం మాది,మీలాగా ప్రకాశం జిల్లా కొండేపి ప్రాంతంలో,పల్నాడు ఏరియాలో పైరవీలు దందాలు చేసి ప్రజలను మోసగించిన చరిత్ర మీది,దీనిపై మీ ఎన్నికల సమయంలో ఆ ప్రాంతాల వారే మీపై కరపత్రాలు పంచిన సందర్భాలు కూడా ఉన్నాయి అవి గుర్తించుకోండి.జరిగిన సంఘటన పూర్వాపరాలు పరిశీలించకుండా జనాన్ని ఉద్దేశించి, దీనికంతటకు కారణం తెలుగుదేశం నాయకుడు సాయిబాబానే ప్రజలను రెచ్చగొట్టి ఇటువంటి ఘటనలకు చేశారనటం,ఈ రాత్రికి మనమందరం సాయిబాబా ఇంటికి వెళ్లి తేల్చుకుందాం, మీరంతా వచ్చేందుకు సిద్ధమేనా అని సభలో జనాలను రెచ్చకొట్టే విధంగా మాట్లాడటం సరైన పద్ధతేనా? శాసనసభ్యుడుగా పోటీ చేసిన వ్యక్తి మాట్లాడే విధానం ఇదేనా అని సాయిబాబా అశోక్ బాబును సూటిగా ప్రశ్నించారు. మొదటిగా తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మను పగలగొట్టిందెవరు ఆలోచించారా?దీనికి ప్రేరేపించింది ఎవరు అనేది ఆలోచించకుండా, విచారించకుండా ఇష్టం వచ్చినట్టు ప్రేలాపన చేయటం సరికాదన్నారు. కొండేపి,పల్నాడు ప్రాంతాల ప్రజలు మీ మాటలు,మీ యొక్క పనులను సహించినప్పటికీ, భట్టిప్రోలు ప్రజలు దగ్గర మీ ఆటలు సాగవన్నారు.గత మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భ ట్టిప్రోలు గ్రామంలో 9వేల ఓట్లు పోలవగా అందులో తెలుగుదేశం అభ్యర్థి ఆనందబాబుకు 6000 ఓట్లకు పైగా పోల్ కాగా,మీకు మూడు వేల ఓట్లు వచ్చాయి దీనిని బట్టి భట్టిప్రోలు గ్రామంలో మీ పార్టీ పరిస్థితి ఏంటో మీకు అర్థమయ్యే ఉండాలి. కానీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఓట్లు రాలవు.మా జండా దిమ్మను మేం పగులగొట్టుకుంటామా? ఇదేమైనా నమ్మశక్యంగా ఉందా. మీరు పబ్లిక్ మీటింగ్లో విలేకరుల ముందు చెప్పిన,రెచ్చకొట్టే వ్యాఖ్యలను భట్టిప్రోలు ప్రజలు నమ్మరన్న విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలన్నారు.ఇటువంటి దురదృష్టకర ఘటనలకు మా పార్టీ ప్రేరేపించదు,అది గ్రహించి ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయవద్దని నా సూచన.ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు,డొక్కు శ్రీనివాసరావులు, రాయన ప్రసాదరావు, జంగం శ్యాంసన్, కంభం సుధీర్,ఆదిన బసవపున్నయ్య, ఇబ్రహీం బేగ్, యార్లగడ్డ పాండురంగారావు, వేల్పురి నాగేశ్వరరావు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గౌతంరాజుకు అభినందనల వెల్లువ

**డిప్యూటి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందనపై హర్షం**



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ జూన్ 30**

యర్రగొండపాలెం నియోజకవర్గంలో భాగమైన దోర్నాల మండలంలో గత సంవత్సర కాలం నుండి తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడుతున్న ప్రజలకు, డిప్యూటి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి నీటి సమస్యకు పరిష్కార మార్గం చూపిన జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి గౌతం రాజు పనితీరుపై మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.గత వైసిపి ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆదిమూలపు సురేష్ దోర్నాల మండలంలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారం విఫలం అవడం,ఆ పార్టినాయకులు నామమాత్రంగా ట్యాంకర్లు పెట్టి నీటి దందా మొదలు పెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఆ తర్వాత ఎన్నికలు సమీపించిన సమయంలోను,మండలంలోని పలు గూడాల ,తాండాల,గ్రామీణ ప్రాంత ప్రజలు ,చెంచుగిరిజనులు, నాయకులు చుట్టు తిరిగిన,రోడ్డెక్కి దర్నాలు చేసిన గొంతు తడుపు చర్యలు నామ మాత్రమే.కొత్తప్రభుత్వం కొలువు తీరి కూటమి అధికారంలోకి రావడంతొ జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి పాకనాటి గౌతం రాజు తో దోర్నాల మండల ప్రజలు నీటి సమస్య పరిష్కారించాలని గోడు వెళ్ళతీసారు.ఈ సందర్భంగా జనసేనాని గౌతంరాజు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ దృష్టికి తీసుకువెళ్ళడంతొ ,ఆయిన యుద్దప్రాతి పధికన వందకు పైగ ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని సంభంధిత ఆర్ డబ్ల్యుయస్ అధికారులను ఆదేశించడం జరిగింది.అలాగే దోర్నాల మండలంలో నెలకోన్న తీవ్ర నీటి సమస్య పరిష్కారం కోసం శాశ్విత పరిష్కార మార్గం చేపట్టేందుకు చర్యలు తీసుకుని ప్రణాళిక రూపోందించాలన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గంలోని దోర్నాల మండలంలో గత సంవత్సరకాలం నుండి తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడుతున్న ప్రజానికానికి హామిగా కాకుండా శాశ్విత పరిష్కారం చూపించడంపై మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి గౌతంరాజు ప్రజా సమస్యలపై గతంలో కూడా స్పందించారని,లాభపేక్ష లేకుండా ప్రజలనాడి పట్టిన నాయకుడు గౌతంరాజు ,రియల్ హీరో పవన్ కళ్యాణ్ సహాయంతో పశ్చిమ ప్రకాశంలో వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.నల్లమల అటవిప్రాంతంలో భాగమైన వెనుకబడిన ప్రాంతంలోని నీటి సమస్య పరిష్కరింన పవన్ కళ్యాణ్ పై ప్రజలు తమదైన రీతిలో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నగరపంచాయతీపరిధిలోని పెన్షన్ల పంపిణీ కి రంగం సిద్ధం

**కమీషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు**

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 30**



నగరపంచాయతీపరిధిలోని అన్ని రకముల పెన్షన్ల పంపిణీ కార్యక్రమము సోమవారం ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేయబడు నని గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని ఒకటి నుండి 20 వార్డులలో జూలై 1వ తేదిన పెరిగిన పెన్షన్ అమౌంట్ ను సచివాలయ ఉద్యోగుల ద్వారా ఉదయం 6 గంటల నుండి ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్దారులకు అన్ని రకముల పెన్షన్ లు పంపిణీ చేస్తామని పెన్షన్ అమౌంట్ తో పాటు ముఖ్యమంత్రి పంపిన లెటర్ కూడా వారికి అందించడం జరుగుతుందని కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు జులై 1వ తేది 95% పెన్షన్ ల పంపిణీ పూర్తి చేయవలసి ఉందన్నారు మిగిలి ఉంటే 2 జులైన పంపిణీ చేయవలసి ఉంటుంది ఎవరైనా పెన్షన్దారులు ఇతర ప్రదేశాలకు వెళ్లి ఉంటే వారు కూడా సోమవారం నాడు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో గల ఒకటి నుండి 20 వార్డులలో రేపు పెన్షన్ పంపిణీకి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిన్నారు.

## కర్లపాలెం నిర్వాసితుల గృహాలను, రీసర్వే చేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

**సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారావు.**





**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 30:**

రామాయపట్నం పోర్టు పరిధిలోని కర్లపాలెం గ్రామస్తులకు, నిర్మాణ వ్యయం పెరిగినందున, మరలా గృహాలకు రీసర్వే చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామ సర్పంచ్ చాపల రమణయ్య అధ్యక్షతన కర్లపాలెంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.నరసింహారావు మాట్లాడుతూ పోర్టు కోసం మత్యకారులు, సర్వస్వం కోల్పోయి, నిరాశ్రయులైన వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ప్రభుత్వ అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో దేశంలో పోర్టులన్నీ ప్రవేటు వ్యక్తులకు అదానీ, అంబానిలకు కట్టబెడుతున్నారని , వారి చేతుల్లోకి వెళ్లిన తరువాత, నిర్వాసితులను, పట్టించు కొనేవారేలేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కావాలంటే పోరాటమే ఏకైక మార్గం అని ఆయన అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోగుల శీనయ్య మాట్లాడుతూ కార్లపాలెం నిర్వాసితులకు వేట కోసం, జెట్టి ఏర్పాటు చేయాలని, 18సంవత్స రాలు దాటిన వారందరికీ, 2024 సంవత్సరం ప్రాతిపదికగా నిర్ణయించి, ప్యాకేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 1లో ఉన్న 18.50 సెంట్లు శివాయి భూమికి నష్ట పరిహారం చెల్లించాలని, కరువు భృతి చెల్లించాలని, 14మంది ఆడబిడ్డలకు మంజూరు అయిన ప్యాకేజీ వెంటనే ఇవ్వాలని, చదువుకున్న వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని, వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూతల పాటి వెంకటేశ్వర్లు, సురేంద్ర, చాపల మణి, శ్రీను, ఏడుకొండలు, చినరమణయ్య , రాజేంద్ర, మీరయ్య, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాళ్లపాడు ప్రాజెక్టు ప్రధాన పైపులైన్‌కు మరమ్మతులు

**పనులను పరిశీలించిన ఎంపీడీఓ**





**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 30**

మండల కేంద్రమైన గుడ్లూరు నుండి రామాయపట్నం వెళ్ళు రాళ్లపాడు ప్రాజెక్టు ప్రధాన పైపులైను మరియు మిట్టపాలెం వైపు వెళ్ళు పైపులైన్ డ్యామేజీ కి గురికావడంతో స్థానిక సర్పంచ్ పాలకీర్తి శంకర్ వాటికి మరమ్మతులను ఆదివారం నిర్వహించారు. గత కొన్ని రోజుల నుండి రాళ్లపాడు ప్రధాన పైపులైన్ గుడ్లూరు బస్టాండ్ సెంటర్ వద్ద పగిలి నీరు వృధాగా పోతుంది. స్థానిక ప్రజలు సమస్యను సర్పంచ్, పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో, డ్యామేజీ అయిన సంబంధిత పైపు టీ జాయింట్ ను తెప్పించి, పగిలిన చోట మట్టిని తీయించి నూతన టీ-జాయింట్ ను అమర్చారు. రాళ్లపాడు ప్రాజెక్టు నుండి మండలంలోని వివిధ పంచాయతీలకు వెళ్లే ప్రధాన పైపులైను కావడం, అది భారీ పరిమాణంలో ఉండటంతో దానికి సంబంధించిన టీ-జాయింట్ చిక్కక, ఆర్డర్ ఇచ్చి తీసుకురావడానికి కొంచెం ఆలస్యం జరిగిందని, వచ్చిన వెంటనే మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. ఈ పైపులైను పనులను స్థానిక ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు పరిశీలించారు.


## అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ అచ్చమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాలు





**పెన్ పవర్ పామూరు జూన్ 30**





మండలంలోని బొట్ల గూడూరు పంచాయితీ పరిధిలోని రఘునాథపురం కమ్మవారిపాలెంలో ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగే శ్రీ అచ్చమాంబ పేరంటాల బ్రహ్మోత్సవం భాగంగా 5వ రోజు అచ్చమాంబ తల్లి కూరగాయలతో దే దివ్యమానంగా అలంకరణతో భక్తులకి దర్శనమిచ్చింది .దేవస్థానం నందు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని . శ్రీ అచ్చమాంబ తల్లికి పొంగళ్ళు, మోకులు, ముడు పులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎద్దుల పందాలతో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళాకారులచే కోలన్న కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అడుసుమల్లి నరసింహారావు, అడుసుమల్లి చెంచాయ, దుద్దుకూరి యోగానంద, దుద్దుకూరి చెంచయ్య, దుద్దుకూరి మల్లికార్జున, రావెళ్ల వెంకటరత్నం, అడుసుమల్లి తిరుపతయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దానంతో మానవ సమాజానికి మేలు

## గంజి ఈశ్వర లింగం

## భారతదేశంలో అవయవ దానం చట్ట, న్యాయపరమైనది -ముప్పవరపు కిషోర్

## నేత్ర,అవయవ, శరీర దానము వలన చిరంజీవులుగా మిగిలిపోవచ్చు -పి. శేషగిరిరావు

**కందుకూరు పెన్ పవర్, జూన్ 30**

కొన్ని శతాబ్దాల పాటు వైద్యులు, సైన్సిస్టులు జరిపిన కృషి ప్రయోగాల ఫలితమే నేటి అవయవ మార్పిడి చికిత్సలు సాపల్యమైనయని నేత్ర,అవయవ, శరీర దాన అవగాహన సదస్సులో పాల్గొన్న అమ్మ నేత్ర, అవయవ,శరీరదాన ప్రోత్సాహకుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంజి ఈశ్వర లింగం అన్నారు. స్థానిక స్కందపురి జనార్ధన స్వామి దేవాలయం కళ్యాణమండపంలో జరిగిన సదస్సులో పాల్గొన్న గంజి ఈశ్వర లింగం మాట్లాడుతూ దేశంలో లక్షలాదిమంది కార్నియా సమస్యతో బాధపడుతూ కంటి చూపు లేకుండా జీవిస్తున్నారని వారికి మరణించిన వ్యక్తి యొక్క కార్నియాను తీసి అమర్చుట ద్వారా తిరిగి చూపును ప్రసాదించవచ్చని అన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా బీపీ షుగర్ కిడ్నీ వ్యాధులు క్యాన్సర్ లాంటి వ్యాధి ఉన్న మరణించిన వ్యక్తి యొక్క కంటి కార్నియాను సేకరించి నలుగురికి కంటి వెలుగు కల్పించవచ్చు. బ్రెయిన్ డెడ్ అయి ఉన్న వ్యక్తుల నుండి గుండె,కిడ్నీ, కాలేయం, లివర్ లాంటి అవయవాలను సేకరించి అవసరం ఉన్నవారికి దానం ఇవ్వవచ్చని దీనివలన చిరంజీవులుగా మిగిలిపోవచ్చు అని తెలియజేశారు. అంతేకాకుండా వైద్య విద్యార్థుల అభ్యసనం కోసం శరీర దానం చేయటం వలన పరిశోధనలకు, మందులు కనుగొనుట కొరకు, వైద్యవిద్యార్థులు శరీర అనాటమీ మీద అవగాహన కల్పించుకోవడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. చనిపోయిన మనిషి యొక్క శరీరాన్ని పూడ్చివేయటము, దహనం చేయటం లాంటి చర్యలు కాకుండా వైద్య కళాశాలలకు పరిశోధన నిమిత్తం అందిస్తే







వారి బాడీ ప్రొఫెసర్లుగా మారి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. వీటితో పాటు చర్మదానం చేయడం వలన అగ్ని ప్రమాదాల్లో గురై చర్మం కోల్పోయిన వారికి, యాసిడ్ దాడులకు గురైన అభాగ్యులకు, ప్రమాదాలలో చర్మం ఊసుపోయిన వారికి ఎంతో మేలు చేసినట్లు అవుతుందని అన్నారు. సమాజంలో రక్తదానం, నేత్రదానం,అవయవ దానం, చర్మదానం,శరీర దానం చేయటం వలన శాస్త్ర సాంకేతిక వైద్య విజ్ఞాన రంగానికి మేలు చేసిన వారమవుతామని ఈ సందర్భంగా తెలిపారు. న్యాయవాది ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ శరీర దానం చేయాలనుకున్న వ్యక్తి తన వ్యక్తిగత అంగీకారంతో పాటు కుటుంబ పరమైన అంగీకారం కూడా తీసుకొవలసి వున్నది. వైద్య విధానం రాష్ట్రాల పరిధిలో ఉన్నందువలన అవయవ దాన చట్టాలు రాష్ట్రాలను బట్టి రూపొందించుకున్నారని 18 సంవత్సరాల లోపు వారు అవయవ దానం చేయవలసి వస్తే తల్లిదండ్రుల అంగీకారం తప్పనిసరి అని అన్నారు. అదేవిధంగా శరీర దానం చేయవలసిన వ్యక్తి వీలునామా ద్వారా గానీ తన మరణాంతరం జరగవలసిన కార్యక్రమాలను కూడా తెలియజేయవచ్చు అని తెలిపారు. అవయవ దానం చేయటం భారతదేశంలో చట్టపరమైన విషయమే అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాసికలు గాండ్ల హరిప్రసాద్ అధ్యక్షత వహించారు. ఆయన తన శరీరాన్ని దానం చేస్తూ అంగీకార పత్రమును అందించడం జరిగినది. ఆయనతోపాటు షేక్ నబీషా, షేక్ అహ్మద్, చనమాల బాలాజీ తదితరులు తమ నేత్ర, అవయవ, శరీర దానాలను చేయుటకు సంసిద్ధం వ్యక్తపరిచారు. ఇప్పటినుండి దమ్మచక్ర ఫౌండేషన్ ద్వారా అవేర్నెస్ ప్రోగ్రామ్స్, కౌన్సిలింగు క్లాసులు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ జీవనాధార సంస్థకు నేత్ర, అవయవ,శరీర దానాలను చేసిన వారి వివరాలను అందిస్తామని ప్రముఖ జియాలజిస్టు పి శేషగిరిరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రావులకొల్లు బ్రహ్మానందం , డాక్టర్ తన్నీరు మల్లికార్జున, చనమాల కోటేశ్వరరావు, ముతకాని లక్ష్మీనారాయణ, పోకూరి కోటయ్య, షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

- ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి.



**కావలి పెన్ పవర్ జూన్ 30**

2024 ఆంధ్రప్రదేశ్ లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో అమలు చేసేందుకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని ఒకే సారి పెంచి, మూడు నెలల బకాయిలు కూడా చెల్లించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కావలి నియోజకవర్గంలో 37,504 మంది లబ్ధిదారులకు రూ. 25,68,38,000 అందివ్వడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద మొత్తంలో లబ్ధిదారులు నగదును అందుకోబోతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరి ఇంట జులై ఒకటవ తేదీ పండుగ వాతావరణం కనబడబోతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందివ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగికి స్థానిక నాయకులు సహకారం అందివ్వడం జరుగుతుందన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తో కలసి నియోజకవర్గంలో జరిగే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించడం, పంపిణీలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన బాపట్ల ఎంపి కృష్ణ ప్రసాద్



**చీరాల, జూన్ 30,పెన్ పవర్ :**

ముఖ్యమంత్రి క్యాంపు కార్యాల యంలో, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ని మ ర్యాద పూర్వకంగా, బాపట్ల ఎం.పి. తెన్నేటి కృష్ణ ప్రసాద్ కలిశారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉన్న సమ యంలో, తెలుగుదేశం పార్టీ హయాంలో 9 ఏళ్ళ పాటు ఐపియస్ అధికారిగా, వివిధ హోదాల లో పనిచేసి, ప్రస్తుతం పార్లమెంట్ సభ్యునిగా అమరా వతి నిర్మాణం, పోలవరం ప్రాజె క్ట్, స్కిల్ సెన్సెస్ లాంటి అద్భు తమైన ప్రాజెక్ట్ లలో కలిసి, పని చేయుట ఎంతో ఆనందంగాఉం దని, ఎంపీ కృష్ణ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

# రోటరీ సేవలు స్ఫూర్తిదాయకం

## చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



**చీరాల, జూన్ 30,పెన్ పవర్ :**

రోటరీ సేవలు స్ఫూర్తిదాయక మని, చీరాల ఎమ్మెల్యే మద్దు లూరి మాలకొండయ్య అన్నా రు. రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, నిరంతరం చేప డుతున్న సామాజిక సేవా కా ర్యక్రమాలలో భాగంగా, రోటరీ సామాజిక భవనం నందు, చీరా ల శాసనసభ్యులు ఎం.ఎం. కొండయ్య చేతుల మీదుగా, 38 మంది విద్యార్థినీ , విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. అనం తరం ఈపూరు పాలెం, జెడ్పిగ రల్స్ హైస్కూల్ లో, 10వ తరగ తిలో, 580మార్కులు సాధించి, నూజివీడు ట్రిపుల్ ఐఐటి లో సీటు కొరకు, దరఖాస్తు చేసు కున్న బూదాటి మౌక్షిక అనే విద్యార్థినికి, సెల్ ఫోన్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఎమ్మెల్యే కొండ య్య ని, మర్యాద పూర్వకంగా రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, బి. హేమంత్ కుమా ర్, జి.వై.ప్రసాద్, గుర్రం రాఘవ రావు, శీరాం రమేష్, జాగర్ల మూడి సురేష్, రామారావు, శివరంగనాయకులు, మువ్వల వెంకట రమణారావు, వీరాంజ నేయులు, బాల వెంకటేశ్వర రావు, రోటరీ సభ్యులు, విద్యా ర్థులు, వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆనందబాబు

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూన్ 30:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ప్యోలిట్ బ్యూరో సభ్యులు, వేమూరు అసెంబ్లీ శాసనస భ్యులు నక్కా ఆనందబాబు ఆదివారం తిరుమల- తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు చే చారు.ఆలయ అర్చకులు ఆనందబాబుకు శ్వేత వస్త్రాలు బహుకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి అయ్యేందుకు దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా కావాలని ఆయన కోరుకున్నారు. ఆనందబాబు వెంట పలువురు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీని ఘనంగా నిర్వహించాలి

## : చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య



**చీరాల, జూన్ 30,పెన్ పవర్**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ ని ఘనంగా నిర్వహించాలని, చీరాల శాసనసభ్యులు మద్దు లూరి మాలకొండయ్య పిలుపు నిచ్చారు. చీరాల క్యాంప్ కార్యా లయం నందు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించి, జులై ఒకటో తేదీన, సచివాలయం సిబ్బందితో కలిసి, పెన్షన్ డిస్ట్రి బ్యూషన్ కార్యక్రమంలో పాల్గొ ని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పం డుగను ఊరు వాడా ఘనంగా నిర్వహించాలని, ఎమ్మెల్యే కొం డయ్య తెలిపారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక భద్రతా పించన్లను ప్రవేశపెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు.ఎన్టీఆర్ హయాంలో నెలకు రూ.35 చొప్పున అందించగా,తరువాత చంద్రబాబు ముఖ్యమంత్రి కాగా నే దానిని రూ.75కు పెంచారని, 2004 ఎన్నికల ప్రచారంలో పెన్ష న్లను రూ.200 చేస్తామని హామీ ఇచ్చిన, వైఎస్ఆర్ అధికారంలో కిరాగానే రూ.25 మాత్రమే పెం చారన్నారు.ఒకేదఫా చేస్తామని చెప్పలేదని దబాయిస్తూ.., ఏడాదికి రూ.25చొప్పున అంటూ నాడు వైఎస్ మోసం చేశారని,కానీ 2014 జూన్ 8న చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చే సిన రోజే పెన్షన్లను రూ.వెయ్యి కి పెంచారు. తరువాత రూ. వెయ్యి నుంచి, రూ.2వేలు చేశారన్నారు. అంటే ఐదేళ్లలో 10రెట్లు పెంచి, పెన్షన్ల పంపిణీ లో రికార్డు సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దే నన్నారు. ఏకంగా రూ.1800 పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీకే సొంతమన్నారు.50ఏళ్లు పైబడిన మత్స్యకారులకు, చేనేతలకు రూ.వెయ్యి పెన్షన్ ఇచ్చామని, టీడీపీ అధికారం లోకి వచ్చిన 2014 నాటికి 39,27,521 పెన్షన్లు ఉండగా, 2019 మార్చి నాటికి 54.25 లక్షలకు పెంచామన్నారు. పె న్షన్లను రూ.3వేలకు పెంచుతా నని ఎన్నికల ప్రచార సమయం లో, వైసీపీ మేనిఫెస్టోలో, పాద యాత్రలో ప్రకటించి, అధికారం లోకి వచ్చాక, కేవలం రూ.250 మాత్రమే పెంచి, చేతులు దులు పుకున్నారని, వైసిపి ప్రభుత్వ తీరును ఎద్దేవా చేశారు. ఏడా దికి రూ.250 చొప్పున పెంచు కుంటూ పోతామని, ప్రమాణ స్వీకారం రోజు ప్రకటించిన జగన్, ముఖ్యమంత్రిగా ఇచ్చిన తొలి మాటపై కూడా మడమ తిప్పారన్నారు. జులై 2020 నుండి పెన్షన్ దారులకు రూ.2500 అందాల్సి ఉండగా.., ఇప్పటి వరకు అలాంటి ప్రస్తా వనే ముఖ్యమంత్రి నుండి గానీ మంత్రుల నుండి గానీ, కనీసం సదరు శాఖ నుండి గానీ రాలేద న్నారు.మళ్లీ చంద్రబాబుముఖ్య మంత్రిగా బాధ్యతలు తీసుకు న్న వెంటనే, అదనంగా వెయ్యి రూపాయలు పెంచారన్నారు.

# ఏపీ లో నేడు పించన్ల పండుగ

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న చంద్రబాబు -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, జూన్30**



నేడు మంగళగిరి నియోజకవర్గంలోని పెనుమాకలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్ళకువెళ్లి పింఛన్లు అందించనున్నట్లు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 65.18 లక్షల మందికి, పింఛన్ల రూపంలో 4,408 కోట్ల నగదు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి, సాయంత్రంలోగా పూర్తిస్థాయిలో పింఛన్ల పంపిణీ చేనున్నట్లు తెలిపారు.

**ప్రతి గ్రామంలో ఇంటికి వద్దకే పింఛన్లు...:** కందుకూరు నియోజకవర్గంలో 40,735 మంది పింఛన్ దారులకు.... 27 కోట్ల, 23 లక్షల, 30 వేల, 500 రూపాయలు పంపిణీ చేయనున్నట్లు స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

నియోజకవర్గంలోని పలుచోట్ల, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని స్వయంగా పింఛన్లు అందించనున్నట్లు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో - 6,688 మంది లబ్ధిదారులకు - 4,44,52,000 నగదు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కందుకూరు మండలంలో - 6,409 మంది - 4,27,65,500 పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వలేటివారిపాలెం మండలంలో - 6,688 మంది - 4,44,52,000, లింగసముద్రం మండలంలో - 5,383 మంది - 3,62,85,500, గుడ్లూరు మండలంలో - 7,397 మంది - 4,80,13,000, ఉలవపాడు మండలంలో - 8,558 మంది లబ్ధిదారులకు - 5,76,76,000 నగదు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వృద్ధాప్య పింఛన్ 3,000 నుంచి 4,000 కు పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. పెంచిన పింఛన్, గడిచిన మూడు నెలలకు 3,000... ఈనెల పింఛన్ 4,000 మొత్తం కలిపి అవ్వ తాతల చేతుల్లోకి ఈ నెలలో 7,000 లు నగదు అందజేయనున్నట్లు తెలియజేశారు.వికలాంగుల పింఛన్ 3,000 నుంచి 6,000 కు పెంచి ఇస్తున్నట్లు తెలిపారు.శాశ్వత అంగవైకల్యం ఉన్నవారి పింఛన్ 5 వేల నుంచి 15 వేలకు అందిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం లాగా ఏడాదికి 250 రూపాయలు చొప్పున పెంచుకుంటూ పోయి, పేదలను మోసం చేయడం చూశాం... కానీ ఇచ్చిన మాట ప్రకారం, పెంచిన మొత్తాన్ని మొదటి నెలలోనే అందజేసి లబ్ధిదారుల కళ్ళల్లో నిజమైన ఆనందాన్ని నింపారు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. విశ్వసనీయత అంటే ఇది అని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

# ప్రగతి ఛారిటీస్ సంస్థకు వి.పి.ఆర్ విరాళం

- రూ.3 లక్షల చెక్కు అందజేసిన వేమిరెడ్డి దంపతులు
- గులాబీ పూలతో కృతజ్ఞతలు తెలిపిన చిన్నారులు





**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు జూన్ 30:**

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమ ఔదార్యం చాటుకున్నారు. నెల్లూరులోని ప్రగతి ఛారిటీస్ సంస్థకు రూ.3 లక్షల విరాళం అందించి ఆదుకున్నారు. ఆదివారం ఛారిటీస్ ఇన్‌ఛార్జి సుబాష్ .. పలువురు చిన్నారులతో కలిసి నెల్లూరులోని వి.పి.ఆర్ నివాసంలో ఈ చెక్కును అందుకున్నారు. అనంతరం సుబాష్ మాట్లాడుతూ.... వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఏటా ప్రగతి ఛారిటీస్ నిర్వహణకు 3 లక్షల రూపాయలు అందిస్తున్నారని చెప్పారు. 2012 నుంచి ఏటా ఈ విరాళం అందిస్తూ ఆదుకుంటున్నారని వివరించారు. ప్రగతి ఛారిటీస్ ద్వారా మూగ, చెముడు చిన్నారులకు చదువు అందిస్తున్నామన్నారు. అలాగే మెంటల్లీ డిజేబుల్స్ చిన్నారుల బాగోగులు చూసుకుంటున్నట్లు వివరించారు. అలాంటి చిన్నారులున్న ప్రగతి ఛారిటీస్ కు వి.పి.ఆర్ దంపతుల ఔదార్యం మరువలేనిదని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు వేమిరెడ్డి దంపతులకు గులాబీ పూలు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పగలు ప్రతీకారాలు ప్రగతికి ప్రతిబంధకాలు

## కందుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి

**కందుకూరు పెన్ పవర్, జూన్ 30**

ఉద్యోగుల విధి నిర్వహణలో నెలకొన్న కక్షలు కార్పన్యాలు ప్రగతికి ప్రతిబంధకాలని కందుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కె.పెద్దన్న శెట్టి అన్నారు. ఆదివారం ఆయనతో పాటు ఏడీసీ భాషా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా డీజిల్ మరియు మెకానికల్ సూపర్వైజర్లు డిపో ప్రాంగణంలో ఆదివారం సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సి ఐ శ్యాంప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ తాను 1987 నుంచి ఆర్టీసీలో ఉమ్మడి రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పలు కేడర్ లలో పనిచేసినట్లు తెలిపారు. విధి నిర్వహణలో ప్రతి అధికారి మరియు ఉద్యోగి చిత్తశుద్ధి అంకితభావంతో పనిచేస్తే ప్రజా మన్ననలుతోపాటు అధికారులు ప్రశంసలు లభిస్తాయని ఆయన అనుభవంగా వివరించారు. క్రింది స్థాయి సిబ్బందిపై అధికారులు వ్యక్తిగత ద్వేషాలు,పగలు ప్రతీకారాలు ప్రదర్శిస్తే ఉజ్వల భవిష్యత్తుతోపాటు వ్యక్తిగత మనుగడ సైతం ప్రమాదానికిగురవుతుందన్నారు. అధికారులు ఎల్లపుడూ ఉద్యోగుల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ సంస్థ మనుగడను ఇనుమడింపజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పెద్దన్న శెట్టి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు శ్యాంప్రసాద్ మాట్లాడుతూ గత రెండేళ్ల కిందట కందుకూరు డిపో మేనేజర్ గా ఆయన బాధ్యతలు చేపట్టారని తెలిపారు. అప్పటినుండి డిపో అభివృద్ధితో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ఆయన కృషి చేశారన్నారు



ఆయన బావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖమయంగా సాగాలని ఆకాంక్షించారు. పలువురు వక్తలు తమ ప్రసంగంలో మేనేజర్ పనితీరును ప్రశంసించారు. ఉద్యోగులంతా మేనేజర్ తో పాటు ఏడీసీని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకటేశ్వర్లు, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు. సమావేశానంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole -523225, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, And Published at H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఒంగోలులో కల్చరల్ అవేర్నెస్ అండ్ కాంపిటెన్స్ వర్క్ షాప్ అదుర్స్..








**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జూన్,30.**

ప్రకాశం జిల్లా ఒంగోలు అంజయ్య రోడ్డు లోని స్థానిక ఏ కే వి కే జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ్ ప్రాంగణంలో ఆదివారం సురోభారతి సంగీత్ కళాకేంద్ర సౌజన్యంతో నేచర్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్చరల్ అవేర్నెస్ అండ్ కాంపిటెన్స్ వర్క్ షాప్ ఏర్పాటు చేశారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 6 గంటల వరకు జరిగిన వర్క్ షాప్ లో ప్రముఖులు, విద్యార్థులు కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ విజయభాస్కర్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా శాస్త్రవేత్త సుందరామయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ లో కూచిపూడిలో 70 మంది, వెస్టన్ డాన్స్ లో 12 మంది, క్లాసికల్ డాన్స్ లో 4గురు, కార్నేటిక్ వొకల్ లో 21మంది, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ లో 5 గురు, ఫోక్ డాన్స్ లో 6 మంది, మొత్తం మీద 132 మంది పాల్గొన్నారని నేచర్ ఫౌండేషన్ ప్రకాశం జిల్లా కమిటీ సభ్యులు తెలియచేశారు.గత జనవరి నెలలో ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో 12 మంది పాల్గొన్నారని, ఈసారి 120 మంది రిజిస్టర్ చేసుకున్నారని, కానీ 132 మంది కళాకారులు రావటం ఎంతో ఉత్సాహంగా కలిగించిందని అన్నారు. పిల్లలు యొక్క తల్లిదండ్రులు ప్రోత్సాహం వల్లే ఇంతటి ఆదరణ లభిస్తుందని ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు.ఈ వర్క్ షాప్ లో ప్రముఖుల పిల్లలు, విద్యార్థులు కళాకారులు పాల్గొన్నారు.వర్క్ షాప్ లో పాల్గొన్న పిల్లలకు న్యాయ నిర్ణయతులు మెరిట్ ఆధారంగా గుర్తించి వారికి సురోభారతి సంగీత్ కళా కేంద్ర బోర్డు ద్వారా సర్టిఫికెట్ తో పాటు మెడల్ ను నాలుగు వారాల్లో అందజేస్తామని,అలానే ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న వారికి ఆల్ ఇండియా లెవెల్ కాంపిటీషన్లో అవకాశం కల్పిస్తామని తెలియజేశారు.జనవరిలో సీజన్-2 కల్చరల్ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని, ఇకపై ప్రతి సంవత్సరం ఇదే విధంగా వర్క్ షాప్ నిర్వహించి వివిధ రంగాలలోని కళాకారులకు, చదువుకునేటువంటి విద్యార్థులకు, సాంస్కృతిక విభాగంలో ఉన్న వ్యక్తులకు నేచర్ సేవా ఫౌండేషన్ ద్వారా ప్రోత్సహిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ భుజంగరావు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరి శ్రీనివాసులు, ఏకేవీకే కాలేజ్ కరస్పాండెంట్ పల్లపు చెంచు రామయ్య, మరియు కాలేజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లోతేటి శివ శంకర్ ను పల్నాడు జిల్లా కలెక్టర్ గా కొన సాగించాలి..

### లావు శ్రీకృష్ణ దేవరాయలను మర్యాద పూర్వకంగా కలసిన ఏం అర్ పి ఎస్ నాయకులు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూన్ 30**

పల్నాడు జిల్లా ఎం అర్ పి ఎస్ అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ, యస్.సి.యస్.టి. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ మరియు యస్.సి., యస్.టి. విజిలెన్స్ కమిటీ అధ్యక్షుడు వట్టెపు మరియదాసు, ఎం అర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ లు,ఆదివారం నాడు నరసరావు పేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయల ను మర్యాద పూర్వకంగా కలసి మన పల్నాడు జిల్లా మొట్టమొదటి కలెక్టర్ గా పని చేసిన లోతేటి శివశంకర్ పల్నాడు జిల్లాలో మెరుగైన సేవలు అందించారని ముఖ్యంగా యస్.సి., యస్.టి., బి.సి.లకు తన వంతు ఎనలేని సేవ చేసిన. మంచి వ్యక్తి మరియు ఏ విధమైన అవినీతి ఆరోపణలు లేని వ్యక్తిని తన ప్రమేయం ఏమి లేకుండా పల్నాడు జిల్లాలో జరిగిన గొడవలలో కలెక్టర్ కు ఏ విధమైన సంబంధం లేక పోయినప్పటికి రాజకీయంగా ఆయనను బాధ్యుడిని చేస్తూ పల్నాడు జిల్లా నుండి బదిలీ చేసినారు. ఇది చాలా అమానుషం.కావున తమరు లోతేటి శివశంకర్ పై జరిగిన రాజకీయ ప్రత్యర్థుల వ్యూహం నుండి తప్పించి, ఆయనను గతంలో మాదిరిగానే పల్నాడు జిల్లా కలెక్టర్ గా నియమించి ఆయనను మరలా పల్నాడు. జిల్లా కలెక్టర్ గా కొనసాగించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు.

## నేడు పింఛన్ల పంపిణీలో పాల్గొననున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు...



**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 30**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొంటారని స్థానిక మండల అభివృద్ధి అధికారి వై.వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు. నేటి ఉదయం 11 గంటలకు గుడ్లూరు మండల పరిధిలో జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు పంపిణీ చేయుదురని అన్నారు.

## 1,2వర్షానికి ఛిద్రమైన టంగుల గొంది రోడ్డు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 30**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జీకే వీధి పంచాయతీకి చెందిన టంగుల గొంది రోడ్డు గురువారం కురిసిన వర్షానికి చిద్రమైంది.ఈ రోడ్డు నిర్మించి ఎంతో కాలం కాలేదని, అధికారుల పర్యవేక్షణ లోపం, గుత్తేదారుల నిర్లక్ష్యం వల్ల అడ్డదిడ్డంగా రోడ్డు పనులు పూర్తి చేశారని, దీంతో వర్షం వస్తే రోడ్లు కోతకు గురి అవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చిద్రమైన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.





# పెరిగిన పింఛన్‌తో అవ్వాతాతల కళ్లల్లో వెలుగులు

### ఇంటికే పింఛన్ పంపిణీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూన్ 30**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ సొమ్ము పెంచడంతోపాటు ఇంటి వద్దే పంపిణీ చేస్తామని స్పష్టంగా చెప్పారని, ఇచ్చిన హామీ మేరకు ఇంటివద్దకే పంపిణీ చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ తాను అధికారం చేపట్టిన వెంటనే పింఛను మొత్తాన్ని రూ.3 నుంచి 4 వేలకు పెంచుతానని చెప్పిన ట్లుగానే చంద్రబాబు, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆ హామీని నెరవేర్చేందుకు పూనుకు న్నారని వెల్లడించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని, అవ్వాతాతల కళ్లల్లో వెలుగులు నింపారని హర్షం వ్యక్తం చేశారు. పింఛను మొత్తాన్ని కూటమి ప్రభుత్వం వయో వృద్ధులకు రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.3 వేల పింఛను మొత్తాన్ని రూ.6 వేలకు పెంచటం వల్ల వారి జీవితాలకు ఆసరా లభించినట్లైందని చెప్పారు.

**రెండు నెలలు అవ్వాతాతలకు నరకం...:** ఎన్నికల సమయంలో వైసీపీ అనుకూల అధికారులు వృద్ధులకు నరకం చూపారని బాలాజి గుర్తు చేశారు. మండుటెండలో బ్యాంకుల చుట్టూ తిప్పి 32 మంది వృద్ధుల చావుకు కారకులయ్యారని ఆరోపించారు. ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేయాలని నాడు టీడీపీ, జనసేన ఎన్నిసార్లు విన్నమించినా పట్టించుకోలేదన్నారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయడానికి అన్ని రకాల అవకాశాలున్నా అధికార యంత్రాంగం రెండు నెలలుగా అలా చేయలేదన్నారు. . ఏప్రిల్ నెలలో మండుటెండల్లో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులను సచివాలయాల వద్దకు



రప్పించారన్నారు. ఇందుకు టీడీపీ, జనసేన కారణమనే భావన ప్రజల్లో కల్పించటానికి, తద్వారా వైఎస్సార్సీపీకి రాజకీయ ప్రయోజనం కలిగించాలనే కుట్రలు చేశారని వెల్లడించారు. సచివాలయ ఉద్యోగుల ద్వారానే ప్రస్తుతం ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేయనున్నారని పేర్కొన్నారు.

### మాజీమంత్రి విడుదల రజనీ ఇంటిముందు

## సజీవ దహనం చేసుకుంటా

### మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తినేని



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూన్ 30**

మాజీ మంత్రి విడుదల రజిని వారి కుటుంబ సభ్యులు వారి మామ చేసిన అరాచకాలు భూకబ్జాలు పుట్టాల పుట్టలు పగులుతున్నాయి.కోట్ల రూపాయల విలువైన ఆస్తులను భూకబ్జాలు చేసి చిలకలూరిపేట చరిత్రలో ఎన్నడు లేని విధంగా దందాలు చేసి అరాచకాలు చేసి అక్రమంగా కోట్ల రూపాయలు దండుకున్నారు మంత్రి విడుదల రజిని వారి కుటుంబ సభ్యులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు వంశస్థులు భూ స్థలాలను ఏ విధంగా కబ్జా చేశారో వివరంగా తెలియపరుస్తూ తక్షణమే మా భూమి మాకు అందించాలి లేదంటే మాజీ మంత్రి విడుదల రజిని వారి మామ విడుదల లక్ష్మీనారాయణ ఇంటిముందు సజీవ దహనం చేసుకుంటానని ఆవేదనతో మాట్లాడారుమాజీమంత్రి విడుదల రజిని, విడుదల గోపి, విడుదల లక్ష్మీనారాయణ, విడుదల కుమారస్వామి, చేసిన అరాచకాలు భూకబ్జాలు ఒక నివేదికగా సీఎం చంద్రబాబు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కి వినతి పత్రం అందజేస్తాం తక్షణమే మా పొలాలు మాకు అందజేయాలని కోరుతున్నాం...

### సుదీర్ఘ సేవలందించి పదవీ విరమణ

# పొందిన పోలీస్ సిబ్బంది..

### హోమ్ గార్డ్ ను సన్మానించి అత్మీయ వీడ్కోలు పలికిన ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్..

### పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జూన్,30**

పోలీసు శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన 4 ఎస్సైలు, 1 ఏఎస్సై మరియు 1 హోమ్ గార్డ్ లను ఆదివారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే కానీ తన వ్యక్తిత్వానికి కాదని, సుదీర్ఘ కాలం పాటు విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను, కఠిన పరిస్థితులను ఎదుర్కొని ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా ముగించడం ఆనందదాయకమని, పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు క్రమశిక్షణ,ఎంతో నిబద్దత, అంకితభావంతో బాధ్యతాయుతంగా జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. పోలీస్ శాఖలో సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.పదవి విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని, పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**పదవీ విరమణ పొందిన వారి వివరములు:** యస్.శారా కుమారి, డబ్ల్యూ ఎస్ ఐ -166, సర్వీస్ -42 సం, పిసి ఆర్/ఐ సి సి ఆర్ ప్రకాశం జిల్లా,కె.వి నరస రాజు, ఎస్ఐ - 879, సర్వీస్ -39 సం, స్పెషల్ బ్రాంచ్, ప్రకాశం జిల్లా,యస్.కమలాకర్, ఎస్ఐ-559, సర్వీస్ -35 సం, డీసీఆర్బీ, ప్రకాశం జిల్లా,జి.కృష్ణయ్య, ఎస్ఐ- 1518, సర్వీస్ -34 సం, వి ఆర్, ప్రకాశం జిల్లా,కె.సుబ్బారావు, ఏ ఎస్ఐ-1534, సర్వీస్ -34 సం, ఒంగోలు టు టౌన్ పియస్, ప్రకాశం జిల్లా, కె.రవీంద్రబాబు, హెచ్ జి.293, సర్వీస్ -24 సం, ప్రకాశం జిల్లా వారు పదవి విరమణ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డీసీఆర్బీ సీఐ







బీమా నాయక్, పిసిఆర్ సీఐ వెంకటేశ్వరరావు, ఆర్ ఐ సీతారామి రెడ్డి, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





